# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.
Janam Reporter
ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రీబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయుగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
మరిన్ని వివరములకు: www.janamreporter.com
9398156948



సంపుటి : 01 సంచిక : 148 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం - 17 - సెప్టెంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## నాగ్‌పూర్-సికింద్రాబాద్ మధ్య వందే భారత్..!

నాగ్‌పూర్ సికింద్రాబాద్ మధ్య తొలి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు.

రైలు ఈ నెల 19 నుంచి అందుబాటులో ఉండనున్నది.



ఢిల్లీ: భారతీయ రైల్వేశాఖ ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా పలు నగరాల మధ్య ఈ రైళ్లు దూసుకెళ్తున్నాయి. సోమవారం ప్రధాని నరేంద్ర మోదీ కొత్తగా మిగతా..2లో

## నిఫా వైరస్ కలకలం..

### అక్కడ మళ్లీ మాస్కులు తప్పనిసరి

వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

నిఫా పాజిటివ్‌గా నిర్ధరణ అయిందని ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జి వెల్లడించారు.




## పెట్రోల్‌పై 10, డీజిల్‌పై 8 తగ్గించొచ్చు..

ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడంలేదన్నారు.

భాజపా ప్రభుత్వం ఏర్పడితే పెట్రోల్, డీజిల్ ధరలను హరియాణా,



జైపుర్: దేశంలో పెట్రోల్, డీజిల్ ధరల విషయంలో కేంద్రంపై కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ విమర్శలు గుప్పించారు. ముడి చమురు ధరలు తగ్గినా మిగతా..2లో

## హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనాలకు రూట్ మ్యాప్ విడుదల.

భారీ అతిభారీ వాహనాలపై పోలీసులు ఆంక్షలు విధించారు.




హైదరాబాద్: భాగ్యనగరం హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనాలకు సంబంధించిన రూట్ మ్యాప్ విడుదలైంది. పోలీసుల ఆంక్షలను గమనిస్తూ నిమజ్జనాలకు వినాయక ప్రతిమలను తరలించాల్సి ఉంటుంది. ఈ మేరకు 17,18వ తేదీల్లో పోలీసుల ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. గణేష్ నిమజ్జన ఊరేగింపు, ట్రాఫిక్ నిబంధనలు, పార్కింగ్ స్థలాలు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సుల రూట్ ఎంట్రీ, భారీ అతిభారీ వాహనాలపై పోలీసులు ఆంక్షలు విధించారు. దీంతో వాహనదారులు ముందస్తుగా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాల్సి ఉంటుంది..

# డిప్యూటీ సీఎం పవన్ సొంతమైన ప్రపంచ రికార్డ్..

తిరుమల, సెప్టెంబర్ 16: పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఆ శాఖకు అరుదైన గౌరవం దక్కింది. ఒకే రోజు పెద్ద సంఖ్యలో గ్రామ సభలు నిర్వహించినందుకు గాను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్‌కు ఎక్కింది. ఏపీ వ్యాప్తంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏపీ ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున గ్రామ సభలను నిర్వహించడాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్‌ను ఈ రోజు (సోమవారం) ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేశాడు. పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి శాఖకు ప్రపంచ రికార్డు వరించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.



## గుజరాత్ నుంచి రాగానే చంద్రబాబు చేసే మొదటి పని అదే..



1 గుజరాత్ నుంచి రాగానే చంద్రబాబు చేసే మొదటి పని అదే..

1 అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోంది..

1 ఈ నెల 20వ తేదీతో కూటమి సర్కార్ 100 రోజుల పాలన పూర్తి చేసుకోబోతోంది.

1 గతంలో జరిగిన కేబినెట్ భేటీలోనే చంద్రబాబు చెప్పేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోంది..అధికారాన్ని అడ్డం పెట్టుకుని కొందరు

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్..




డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారని చెబుతున్నారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తప్పా అని ప్రశ్నించారు.

తెలంగాణ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ ప్రాంగణంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మిగతా..2లో

## గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది: చంద్రబాబు



2014లో రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రవేశపెట్టాం.

గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి.

గీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలి." అని చంద్రబాబు అన్నారు.

గాంధీనగర్: ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదని, 1991లో సంస్కరణలు వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మిగతా..2లో

## కోల్ కతాలో నిరసనల్లో కీలక పరిణామం..



మమతాను కలిసి, చర్చలు జరిపేందుకు ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది.

రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కూడా దీనిపై స్పందించారు.

చివరిసారి మమతా సర్కారు నుంచి కూడా జూనియర్ డాక్టర్లుకు పిలుపు అందింది.

కోల్ కతా జూనియర్ డాక్టర్ల ఘటన ప్రస్తుతం దేశంలో పెనుదుమారంగా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికి కూడా కోల్ కతాలో జూనియర్ డాక్టర్లు సమ్మెను

# జగన్‌కు మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

పడవల తొలగింపులో కొత్త విధానానికి శ్రీకారం...

విద్యాశాఖపై జగన్‌కు కనీస అవగాహన లేదు...

వైసీపీ ప్రభుత్వంలో విద్యాశాఖను నిర్లక్ష్యం చేశారని తీవ్ర విమర్శలు గుప్పించారు.

విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలో జగన్ విఫలం అయ్యారని ఆరోపించారు.



అమరావతి: పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డికు ఏపీ మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో విద్యాశాఖను నిర్లక్ష్యం చేశారని తీవ్ర విమర్శలు గుప్పించారు. మాజీ సీఎం జగన్ అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడంలో జగన్ విఫలం అయ్యారని ఆరోపించారు. ఈ మేరకు ట్విట్టర్ లో మాజీ సీఎం జగన్, వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. "ఏం చదివావో తెలియదు.. ఎక్కడ చదివావో అస్సలు తెలియదు.. నువ్వు విద్యాశాఖ గురించి లెక్చర్ ఇవ్వడం వింతగా ఉంది. ఫేక్ జగన్! కనీస అవగాహన లేకుండా రాత్రి ఆత్మలతో మాట్లాడి ఉదయం.. మీరు తీసుకున్న నిర్ణయాలతో వెయ్యి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల పాలిట శాపంగా మారింది. సీబీఎస్ఈ విధానంలో పరీక్షలు రాయడానికి అవసరమైన సామర్థ్య పెంపు, ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ ఇవ్వకుండానే పరీక్షా విధానం మార్చడంతో పదోతరగతి చదువుతున్న 75 వేల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది" మిగతా..2లో

## ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్ల తొలగింపు..



ఏడోరోజూ బోట్ల వెలికితీత పనుల్లో బెకెమ్ సంస్థ ఇంజినీర్లు, అధికారులు,

ఒక్కోటి 40 టన్నుల బరువుండి నదిలో ఇసుక డ్రెడ్జింగ్

రెండు భారీ బోట్లు 300 టన్నులకు పైగా బరువును అవలీలగా లాగేలా గడ్డర్లను అమర్చారు.

# పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకున్న చంద్రబాబు




వైసీపీ అధినేత జగన్ మరోసారి సీఎం చంద్రబాబుపై విమర్శలకు దిగారు. ట్విట్టర్ వేదికగా ఆయన చంద్రబాబు పాలనను ఎండగట్టారు. గవర్నమెంటు స్కూళ్లలో సీబీఎస్ఈ రద్దుపై ఆయన స్పందించారు. దీనిపై జగన్ స్పందిస్తూ.. గవర్నమెంటు స్కూళ్లలో సీబీఎస్ఈ రద్దుతో మీరు (చంద్రబాబు) మరోసారి పేదల వ్యతిరేకి అని నిరూపిం చుకున్నారని చంద్రబాబును జగన్ ఎద్దేవా చేశారు. తద్వారా నాణ్యమైన మిగతా..2లో

# నిఫా వైరస్ కలకలం..

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: కేరళలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తోంది. మరణాలు సైతం చోటుచేసుకుంటున్నాయి. వైరస్ వ్యాప్తిని నియంత్రించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. జిల్లాలో మళ్లీ మాస్కులను తప్పనిసరి చేశారు. తదుపరి ఆదేశాలు ఇచ్చేంత వరకూ ఈ నిబంధన కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిఫా వైరస్‌తో అక్కడ 23 ఏళ్ల వ్యక్తి గత సోమవారం చనిపోయారు. పెరింతల్‌మన్నలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పుణెలోని వైరాలజీకి నమూనాలు పంపగా నిఫా పాజిటివ్‌గా నిర్ధరణ అయిందని ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జి వెల్లడించారు. మృతుడితో సన్నిహితంగా మెలిగిన వారి ఆచూకీ తెలుసుకునేందుకు వైద్యారోగ్య, రెవెన్యూ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో నిఫా వైరస్ ప్రొటోకాల్ ప్రకారం కఠిన నిబంధనలను అధికారులు అమలు చేస్తున్నారు.తిరువలి పంచాయతీ పరిధిలోని నాలుగు వార్డుల్లో సినిమా థియేటర్లు, విద్యా సంస్థలను మూసివేయాల్సిందిగా ఆదేశించారు. ఒకే చోట ఎక్కువ మంది ప్రజలు గుమికూడవద్దని ఆదేశాలు జారీ చేశారు. నిఫా వైరస్ జంతువుల నుంచి నేరుగా మనుషులకు సోకుతుందని తేలింది. దీన్ని జునోటిక్‌గా పేర్కొంటారు. తొలిసారి నిఫా వైరస్‌ను 1999లో గుర్తించారు. నిఫా ఆతిథ్య జీవుల జాబితాలో పందులు, ఫ్రూట్ బ్యాట్ అనే గబ్బిలాలు, కుక్కలు, మేకలు, గొర్రెలు, పిల్లులు, గుర్రాలు ఉన్నాయి. ముఖ్యంగా ఫ్రూట్ బ్యాట్స్‌లో ఇవి సహజంగానే ఉంటాయి. వాటిపై ఎటువంటి ప్రభావం చూపించలేవు. ఈ గబ్బిలాలు పండ్లపై వాలితే వాటిని తీసుకోవడం ద్వారా వైరస్ మనుషులలోకి ప్రవేశిస్తుంది. రోగి నుంచి వెలువడే స్రావాల ద్వారా కూడా ఇతరులకు వైరస్ వ్యాపిస్తుంది.

## గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత్ ఐటీ నిపుణుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఉంటున్నారని చెప్పారు. " గతంలో ఐటీ ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవి. ఇవాళ విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయి. 2014లో రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రవేశపెట్టాం. విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్‌ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలి. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. క్లీన్ ఎనర్జీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉంది. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉంది. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలి." అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించినట్లు గుర్తు చేశారు. " క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంది. నెడ్ క్యాప్ నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. ఏపీలో విన్-విన్నర్ విధానంలో భూ సమీకరణ జరుగుతుంది" అని చంద్రబాబు తెలిపారు.

## పెట్రోల్‌పై 10, డీజిల్‌పై 8 తగ్గించొచ్చు..

మొదటి పేజి తరువాయి

పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడంలేదన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం, చమురు కంపెనీలు కలిసి సామాన్యుడి జేబులను కొల్లగొడుతున్నట్లు కనబడుతోందని ఆరోపిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. "గడిచిన ఆరు నెలల కాలంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు 21శాతం మేర తగ్గాయి. కానీ, పెట్రోల్, డీజిల్ ధరలను మాత్రం తగ్గించలేదు. చూస్తుంటే.. కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు కలిసి సామాన్యుడి జేబులను లూటీ చేస్తున్నాయనిపిస్తోంది. తగ్గిన ముడిచమురు ధరల ప్రకారం.. పెట్రోల్‌పై రూ.10, డీజిల్‌పై రూ.8వరకు తగ్గించవచ్చు" అని గహ్లోత్ పేర్కొన్నారు.

### రేపే కేజ్రీవాల్ రాజీనామా.. ఎల్‌జీని సమయం కోరిన సీఎం..!

ఇంధన ధరల తగ్గింపు విషయంలో రాజస్థాన్ ప్రజలను భాజపా రెట్టింపు మోసం చేసిందని మండిపడ్డారు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్రమోదీ ఇక్కడ భాజపా ప్రభుత్వం ఏర్పడితే పెట్రోల్, డీజిల్ ధరలను హరియాణా, గుజరాత్‌లతో సమానంగా ఉండేలా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ అది ఇప్పటివరకు జరగలేదన్నారు. ఈ హామీని ఎప్పటికి నెరవేరుస్తారో రాజస్థాన్ ప్రజలు తెలుసుకోవాలనుకొంటున్నారని తెలిపారు.

## రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్..

మొదటి పేజి తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఇన్?చార్జ్ దీపాదాస్ మున్షి, పీసీసీ చీఫ్ మహేశ్ కూమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, పార్టీ నేతలు పాల్గొన్నారు. తొలుత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ చేతుల మీదుగా ఆగస్ట్ 20న విగ్రహాన్ని ఆవిష్కరిం పజేయాల నుకున్నారు. అనివార్య కారణాల వల్ల వారు రాలేకపోతున్నారని.. అందకే సీఎం రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారని చెబుతున్నారు. అయితే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడాన్ని బీఆర్ఎస్ వ్యతిరేస్తోంది. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలే ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే తెలంగాణ తల్లి విగ్రహానికి భూమి పూజ చేశారు. వచ్చే డిసెంబర్? 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని తెలిపారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వ్యతిరేకంగారాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలభిషేకాలు చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తల్లిని అవమానపరిచారని కేటీఆర్ ఆరోపించారు. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన రాజీవ్ గాంధీ విగ్రహం పెడితే తప్పా అని ప్రశ్నించారు. డిసెంబర్ 9వ తేదీన సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని స్పష్టం చేశారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు. ఇన్ని రోజులు ప్రభుత్వం ఉన్న బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని ఎందుకు గుర్తుకు రాలేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నిలదీశారు. బీఆర్ఎస్ నేతలు ఒకటి అంటే తాము రెండు అంటామని హెచ్చరించారు.

## జగన్‌కు మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

మొదటి పేజి తరువాయి

అని నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుణదల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో పోడియం తొలగింపు పనులు షురూ...

సీబీఎస్ఈలో పరీక్షలు..

"ఆత్మలతో కాకుండా నిపుణులతో చర్చించి వచ్చే విద్య సంవత్సరం 6వ తరగతి నుంచే పరీక్షా విధానంలో మెల్లగా మార్పులు తీసుకొచ్చి సీబీఎస్ఈలో పరీక్షలు రాసేందుకు సిద్ధం చేస్తాం. గుడ్లు, చిక్కి, ఆఖరికి ఆయాల జీతాలు కూడా బకాయి పెట్టి పోయిన కంసమామ అయిన మీరు ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చానని చెప్పుకోవడం విడ్డూరంగా ఉంది. మీరు అంత ఉద్ధరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గిందో సెలవివ్వండి" అని నారా లోకేష్ ప్రశ్నల వర్షం కురిపించారు.

## వైసీపీని ప్రజలు క్షమించరు, ఆ పార్టీ నాయకులను దేవుడు కూడా కాపాడలేడు, ఆనం

ఆంధ్రప్రదేశ్ ప్రజలపై వైసీపీ నాయకులకు ఎలాంటి ప్రేమాభిమానాలు, సానుభూతి లేదని, ఐదు సంవత్సరాలు పాలించిన ఆ పార్టీ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారని, వరద బాధితులకు సహాయం చెయ్యడానికి ఆ పార్టీ నాయకులకు కనీసం చేతులు కూడా రావడం లేదని, వైసీపీ నాయకులను ప్రజలు క్షమించరని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. తిరుమలలో శ్రీవారిని దర్శనం చేసుకున్న తర్వాత మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రమ, పట్టుదలతో పని చేశారని, సాటి మంత్రులు, అధికారులు కష్టపడి పని చేయడం వల్లనే విజయవాడలో ఇంత త్వరగా సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలకి ఇప్పుడు ఎలాంటి కష్టం వచ్చినా తన అనుభవంతో ఆదుకోవడానికి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉంటారని మరోసారి రుజువు చేశారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడ ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వంపైన ఆరోపణలు చేస్తున్నారు తప్పా ఆ ప్రాంతంలోని ప్రజలను ఆదుకోవడానికి ఏమాత్రం ఆసక్తి చూపించలేదని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. విజయవాడ కూడా ఆంధ్రప్రదేశ్ లోనే ఉందని, ఐదు సంవత్సరాల పాలించడానికి అధికారం ఇచ్చిన ప్రజలకి, విజయవాడ నగర ప్రజలకు ఏం న్యాయం చేశాము అని వైసీపీ నాయకులు బహిరంగంగా చెప్పాలని ఆనం రామనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీరాజ్ శాఖను భ్రష్టు పట్టించారని, పంచాయతీరాజ్ వ్యవస్థని వైసీపీ నాయకులు నాశనం చేశారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరోపించారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పవన్ కల్యాణ్ కేవలం వంద రోజుల్లో పంచాయతీరాజ్ వ్యవస్థని సరి చేశారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉంటున్నారని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ని శ్రీ వెంకటేశ్వర చల్లగా ఆశీర్వదించాలని, వారు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని, ఇద్దరూ ఇంకా పదికాలాలపాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవ చేయడానికి ఆ దేవుడు శక్తిని ప్రసాదించాలని దేవుడిని కోరుకున్నానని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం విచారణ జరిపిస్తుందని, తప్పు చేసిన వారిని ఆ భగవంతుడు కూడా కాపాడలేడని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నానని ఆంధ్రప్రదేశ్ మంత్రి ఆనం..

# నాగ్‌పూర్-సికింద్రాబాద్ మధ్య వందే భారత్..!

మొదటి పేజి తరువాయి

ఆరు వందే భారత్ రైళ్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇందులో నాగ్‌పూర్ సికింద్రాబాద్ మధ్య తొలి వందే భారత్ రైలును ప్రధాని ప్రారంభించారు. ఇక ఈ రైలు ఈ నెల 19 నుంచి అందు బాటులో ఉండనున్నది. ప్రతి మంగళవారం మినహా మిగతా ఆరు రోజులు పరుగులు తీస్తుంటుంది. ఈ సెమీ హైస్పీడ్ రైలు ప్రతిరోజు ఉదయం 5 గంటలకు నాగ్‌పూర్ రైల్వేస్టేషన్ నుంచి బయలు దేరుతుంది. 5.43 గంటలకు సేవ్‌గ్రామ్‌కు చేరుతుంది. అక్కడి నుంచి 7.03 గంటలకు చంద్రాపూర్‌కు చేరుకొని.. 7.05 గంటలకు బయలుదేరుతుంది. 7.20 గంటలకు బల్హార్షా చేరుకొని.. 7.25 గంటలకు బయలుదేరి.. 9.08గంటలకు రామగుండం స్టేషన్‌కు వస్తుంది. 10.04గంటలకు కాజీపేట, మధ్యాహ్నం 12.15 గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుతుంది. ఇక తిరుగు ప్రయాణంలో ఒంటిగంటకు బయలుదేరి.. ఆయా స్టేషన్ల మీదుగా రాత్రి 8.20 గంటలకు నాగ్‌పూర్‌కు చేరుకుంటుంది. ఇక ఈ రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. ఇందులో




రెండు ఎగ్జిక్యూటివ్, 18 చైర్‌కార్ కోచులు ఉంటాయి. ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో కేవలం 16, ఎనిమిది కోచ్‌లతో మాత్రమే వందే భారత్ రైళ్లు రాకపోకలు సాగిస్తుండగా.. నాగ్‌పూర్ సికింద్రాబాద్ మధ్య నడిచే ఈ రైలుకు మాత్రం 20 కోచ్‌లు ఉండనున్నాయి. మహారాష్ట్ర తెలంగాణ మధ్య తొలి వందే భారత్ రైలు కాగా.. వ్యాపారులు, ఐటీ ప్రొఫెషనల్స్, విద్యార్థులు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారికి ఈ రైలు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇక టికెట్ విషయానికి వస్తే సికింద్రాబాద్ నుంచి నాగ్‌పూర్ వరకు చైర్‌కార్‌కి రూ.1500.. ఎగ్జిక్యూటివ్ చైర్‌కార్‌కి రూ.2875గా ధర నిర్ణయించారు. సికింద్రాబాద్ నుంచి వరంగల్‌కు ఏసీ ఛైర్‌కార్ రూ.710, ఎగ్జిగ్యూటివ్ ఛైర్‌కార్ ధర రూ.1,195గా ఉన్నది. సికింద్రాబాద్ నుంచి రామగుండం వరకు ఏసీ చైర్‌కార్‌లో రూ. 865 కాగా.. ఎగ్జిగ్యూటివ్ చైర్‌కార్‌లో రూ.1,510గా నిర్ణయించింది. ఇక ఈ రైలుకు 20101-20102 నంబర్ కేటాయించారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద బోట్ల తొలగింపు..

మొదటి పేజి తరువాయి

విజయవాడ : ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్ద చిక్కుకున్న బోట్ల తొలగింపునకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఏడోరోజూ బోట్ల వెలికితీత పనుల్లో బెకెమ్ సంస్థ ఇంజినీర్లు, అధికారులు, సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకు అమలు చేసిన నాలుగు వ్యూహాలు విఫలమవడంతో సరికొత్త ప్లాన్‌తో బోట్లను బయటకు తెచ్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఒక్కోటి 40 టన్నుల బరువుండి నదిలో ఇసుక డ్రెడ్జింగ్ చేసే రెండు భారీ ఇసుక బోట్లను ఇనుప గడ్డర్లతో అనుసంధానించిన ఇంజినీర్లు.. వాటిని ప్రకాశం బ్యారేజీ గేట్ల వద్దకు తీసుకువచ్చారు. ఈ రెండు భారీ బోట్లు 300 టన్నులకు పైగా బరువును అవలీలగా లాగేలా గడ్డర్లను అమర్చారు. కృష్ణా నదిలో బ్యారేజీ 67వ గేటు వద్ద చిక్కుకున్న భారీ బోటును పైకి తీసుకు వచ్చి రెండు పడవల మధ్య భాగంలో గొలుసులు, రోప్‌లతో గట్టిగా కట్టారు. రెండు పడవలను ఒకేసారి నడుపుతూ చిక్కుకున్న పడవను ఒడ్డుకు లాక్కుని వచ్చేలా ప్రణాళికను అమలు చేస్తున్నారు. గత ఆరు రోజులుగా 4 రకాల ప్లాన్లను ఇంజినీర్లు




అమలు చేయగా అన్నీ విఫలమయ్యాయి. తొలుత వంద టన్నుల బరువు ఎత్తే రెండు భారీ క్రేన్లతో బోట్లకు కట్టి ఎత్తే ప్రయత్నం చేయగా విఫలమైంది. డైవింగ్ టీంలతో బోట్లను రెండు భాగాలుగా ముక్కలు చేసి బయటకు తీసేందుకు చేసిన ప్రయత్నమూ ఫలించలేదు. భారీ పడవలను వెలికి తీయడంలో అనుభవం ఉన్న కాకినాడకు చెందిన అబ్బులు టీంను రంగంలోకి దింపారు. భారీ పడవలకు రోప్‌లను కట్టి వెనక్కి లాగగా 20 మీటర్ల దూరం వచ్చి ఇసుకలో చిక్కుకుని పైకి రాలేదు. ఆదివారం పొక్లెయిన్‌కు రోప్‌లు కట్టి రోజంతా లాగినా కేవలం 5 మీటర్లు మాత్రమే కదిలి.. బయటకు రాకుండా మొరాయించాయి. దీంతో ఈ రోజు ప్లాన్ 5ను అమలు చేస్తున్నారు. ప్లాన్ సఫలమైతే ఒక బోటును వెలికి తీయనున్నట్లు అధికారులు తెలిపారు.

# పేదల వ్యతిరేకి అని మరోసారి నిరూపించుకున్న చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

విద్యకు గండికొడుతున్నారు. ముఖ్యమంత్రిగా మీరు, విద్యాశాఖ మంత్రిగా మీ కుమారుడు తిరోగమన నిర్ణయాలతో ప్రభుత్వస్కూళ్లను మళ్లీ మొదటికే తీసుకెళ్తున్నారు. మీ ఇళ్లల్లో పిల్లలకు అత్యుత్తమ చదువులు అందించాలనుకుంటారు కానీ, గవర్నమెంటు స్కూలు పిల్లల విషయంలో వివక్ష ఎందుకు? వాళ్లు ఎప్పటికీ కింద స్థాయిలోనే ఉండిపోవాలా? వారి జీవితాలకు మీరు శాపంపెట్టిన మాదిరిగా ఈ నిర్ణయాలు ఏంటని కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ అధినేత ప్రశ్నించారు. దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోకపోవడంతో గవర్నమెంటు స్కూళ్ల రూపురేఖలు మార్చే కార్యక్రమాలను రద్దుచేయడం ఎంతవరకు సమంజసమని చంద్రబాబు సర్కార్‌ను జగన్ నిలదీశారు. ముఖ్యమంత్రిగా మీ 14 ఏళ్లకాలంలో చేయలేని పనులన్నీ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం చేసింది. నాడు-నేడు, ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ, ఐబీవైపు అడుగులు, టోఫెల్, సబ్జెక్టు టీచర్ల కాన్సెప్ట్, తరగతి గదుల్లో 6వ తరగతి నుంచి ఇంటరాక్టివ్ ఫ్లాట్ పానల్స్, 8వ తరగతి వచ్చే సరికే ట్యాబుల పంపిణీ, విద్యాకానుక, రోజుకో మెనూతో గోరుముద్ద... ఇలా పేద పిల్లల తలరాతలను మార్చే చదువులను అందించడానికి వైసీపీ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను తీసుకువచ్చిందని జగన్ తెలిపారు. మీ హయాంలో ఇప్పుడు ఒక్కొక్కటిగా వీటిని రద్దుచేస్తూ వస్తున్నారు. గవర్నమెంటు స్కూళ్ల పిల్లలను ప్రైవేటు బాట పట్టించడానికి మీరు, మీ కుమారుడు కుట్రను అమలు చేస్తున్నారని జగన్ చెప్పుకొచ్చారు. మీ పార్టీ నాయకులకు చెందిన ప్రైవేటు స్కూళ్లు బాగుండాలి? గవర్నమెంటు స్కూళ్లు నిర్వీర్యం



అయిపోవాలి? మీ ఉద్దేశం అదేగా? తమ పిల్లలకు మంచి చదువులు అందించడం కోసం తల్లిదండ్రులు వారి సొంతజేబు నుంచి ఎందుకు ఖర్చుచేయాలి? అలాంటప్పుడు ఇక ప్రభుత్వాలు ఎందుకని జగన్ ప్రశ్నించారు. గవర్నమెంటు స్కూళ్లలో ఇంగ్లిషు మీడియంను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మీరు, ఈ "ఈనాడు" కోర్టులకువెళ్లి అడ్డుకున్న తీరును ఇప్పటికీ ప్రజల మరిచిపోలేరని ఈ సందర్భంగా జగన్ గతాన్ని గుర్తు చేశారు. మన గవర్నమెంటు స్కూలు పిల్లలు, అందులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు దేంట్లోనూ తక్కువకాదు చంద్రబాబుగారూ? వీళ్లంతా తెలివైన వారు. పైగా ప్రభుత్వ టీచర్లు లక్షలమంది పోటీపడే పరీక్షల్లో ఉత్తీర్ణులై, చక్కటి శిక్షణకూడా పొందినవారు. ప్రైవేటు స్కూళ్లలో ఉన్నవారికంటే గొప్పచదువులు చదివినవారు, గొప్పగా చదువులు చెప్పగలిగినవారు. అలాంటివారిని తక్కువగా చూసే మీ మనస్తత్వాన్ని ముందు మార్చుకోండి. పిల్లలకు కావాల్సింది వారిలో ఆత్మవిశ్వాసం నింపడం, సరైన శిక్షణ, పటిష్ట బోధన. టీచర్లకు అందించాల్సింది ప్రేరణ, ప్రోత్సాహం, ఓరియంటేషన్. గడచిన ఐదేళ్లలో ఈ దిశగా వారు ఎంతో ప్రయాణంచేశారు. మళ్లీ ఇప్పుడు వారిని నిరుత్సాహపరిచి, ఉద్దేశపూర్వకంగా ఎందుకు దెబ్బతీస్తున్నారని చంద్రబాబు తీరుపై జగన్ మండిపడ్డారు. పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించే ఆయుధం చదువు మాత్రమే. వెంటనే ప్రభుత్వ స్కూళ్లను నిర్వీర్యంచేసే తప్పుడు పనులు మానుకోండని చంద్రబాబు సర్కార్‌కు జగన్ హితవు పలికారు. మేం తీసుకొచ్చిన సంస్కరణలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లండి. గవర్నమెంటు స్కూళ్ల పిల్లలు ప్రపంచస్థాయి చదువులను చదువుకునే అవకాశాలను దెబ్బతీయకండి. లేదంటే మీరు పేదప్రజల వ్యతిరేకులుగా, చరిత్రహీనులుగా మిగిలిపోతారని చంద్రబాబు సర్కార్‌ను జగన్ హెచ్చరించారు.

# గుజరాత్ నుంచి రాగానే చంద్రబాబు చేసే మొదటి పని అదే..

మొదటి పేజి తరువాయి


ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు.. ప్రకృతి సంపదలను దోచుకుంటున్నారు.. ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలకు, మంత్రుల బంధువులకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.. మరికొంత మందికి నేరుగా క్లాస్ తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారని టీడీపీవర్గాలు చెబుతున్నాయి.. ఈ నెల 20వ తేదీతో కూటమి సర్కార్ 100 రోజుల పాలన పూర్తి చేసుకోబోతోంది. దీంతో మంత్రుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమవుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాలపై ప్రజల స్పందనను కొన్ని సర్వేల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు తెప్పించుకున్నారట.. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన.. ఏపీకి రాగానే కొందరు ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అవుతారని విశ్వసనీయ సమాచారం.. కొందరి వ్యవహారశైలితో మొత్తం ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని గతంలో జరిగిన కేబినెట్ భేటీలోనే చంద్రబాబు చెప్పేశారు. గుజరాత్ నుంచి రాగానే ఎమ్మెల్యేలను విడతల వారీగా లేదా ఒకేసారి పిలిపించి మాట్లాడబోతున్నారని సీనియర్ నేతలు చెబుతున్నారు. కడప, శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై చంద్రబాబు అసంతృప్తితో ఉన్నారట.. వారితో పాటు.. మహిళా ఎమ్మెల్యే భర్త తీరుపై ఆయనకు పిర్యాదులు రావడంతో దాని మీద కూడా సీరియస్ క్లాస్ ఉంటుందని.. పార్టీ ముఖ్యనేతలు చర్చించుకుంటున్నారు.. ఎమ్మెల్యేలను కట్టడి చెయ్యకపోతే పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందన్న భావనలో ఉన్న చంద్రబాబు.. ఈ విధం క్లాస్ తీసుకోబోతున్నారని సమాచారం..

**అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోంది..**

**ఈ నెల 20వ తేదీతో కూటమి సర్కార్ 100 రోజుల పాలన పూర్తి చేసుకోబోతోంది.**

**గతంలో జరిగిన కేబినెట్ భేటీలోనే చంద్రబాబు చెప్పేశారు.**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు అవుతోంది..అధికారాన్ని అడ్డం పెట్టుకుని కొందరు ఎమ్మెల్యేలు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు.. ప్రకృతి సంపదలను దోచుకుంటున్నారు.. ఇప్పటికే కొందరు ఎమ్మెల్యేలకు, మంత్రుల బంధువులకు చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.. మరికొంత మందికి నేరుగా క్లాస్ తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారని టీడీపీవర్గాలు చెబుతున్నాయి.. ఈ నెల 20వ తేదీతో కూటమి సర్కార్ 100 రోజుల పాలన పూర్తి చేసుకోబోతోంది. దీంతో మంత్రుల పనితీరుపై ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమవుతున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాలపై ప్రజల స్పందనను కొన్ని సర్వేల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు తెప్పించుకున్నారట.. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న ఆయన.. ఏపీకి రాగానే కొందరు ఎమ్మెల్యేలతో విడివిడిగా భేటీ అవుతారని విశ్వసనీయ సమాచారం.. కొందరి



వ్యవహారశైలితో మొత్తం ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని గతంలో జరిగిన కేబినెట్ భేటీలోనే చంద్రబాబు చెప్పేశారు. గుజరాత్ నుంచి రాగానే ఎమ్మెల్యేలను విడతల వారీగా లేదా ఒకేసారి పిలిపించి మాట్లాడబోతున్నారని సీనియర్ నేతలు చెబుతున్నారు. కడప, శ్రీకాకుళం, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు చెందిన పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై చంద్రబాబు అసంతృప్తితో ఉన్నారట.. వారితో పాటు.. మహిళా ఎమ్మెల్యే భర్త తీరుపై ఆయనకు పిర్యాదులు రావడంతో దాని మీద కూడా సీరియస్ క్లాస్ ఉంటుందని.. పార్టీ ముఖ్యనేతలు చర్చించుకుంటున్నారు.. ఎమ్మెల్యేలను కట్టడి చెయ్యకపోతే పార్టీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందన్న భావనలో ఉన్న చంద్రబాబు.. ఈ విధం క్లాస్ తీసుకోబోతున్నారని సమాచారం..

# కోల్ కతాలో నిరసనల్లో కీలక పరిణామం..

మొదటి పేజి తరువాయి

మరోవైపు.. సుప్రీంకోర్టు విధుల్లో చేరాలని ఆదేశించిన కూడా.. వైద్యులు మాత్రం ఏమాత్రం వెనక్కు తగ్గడం లేదు. ఈ క్రమంలో ఇటీవల మమతా బెనర్జీ సెప్టెంబర్ 14 న నిరసన తెలియజేస్తున్న డాక్టర్లదగ్గరకు వెళ్లి , చర్చలకు రావాలని కూడా పిలుపునిచ్చారు. తాను.. సీఎంగా కాకుండా.. ఒక దీదీలా వచ్చానని చెప్పారు. మీ బాధలన్ని వింటానన్నారు. ఈక్రమంలో జూనియర్ డాక్టర్ లు మాత్రం తమతో మీటింగ్ ను లైవ్ టెలికాస్టు చేయలని, 40 మంది వస్తామని చెప్పారు. కానీ సీఎం తరపు ప్రతినిధులు మాత్రం.. కేసు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి.. లైవ్ స్ట్రీమింగ్ కుదరదని, కావాలంటే మీరు ఫోన్ లలో రికార్డులు చేసుకొవచ్చని తెలిపారు. అదే విధంగా 10 మంది సభ్యులుగా ఏర్పడి చర్చలకు రావాలని మమతా తరపు ప్రతినిధులు చెప్పారు. కానీ జూనియర్ డాక్టర్లు మాత్రం దీనికి అంగీకరించలేదు. ఈ క్రమంలో సెప్టెంబరు 14 న మమతా నివాసమైన.. కాళీ ఘాట్ సమీపంలోని..బంగ్లాకు చేరుకుని మమతా కోసం చూశారు. కానీ అప్పటికే జూనియర్ డాక్టర్లు చెప్పిన సమయం కన్నా.. ఆలస్యంగా రావడంతో సమావేశం జరగలేదు. తాజాగా, ఐదోసారి అదే విధంగా చివరిసారి మమతా సర్కారు నుంచి కూడా జూనియర్ డాక్టర్లుకు పిలుపు అందింది. దీంతో డాక్టర్లు సైతం.. మమతాను కలిసి, చర్చలు జరిపేందుకు ఆసక్తి చూపించినట్లు తెలుస్తోంది. ఈక్రమంలోదీని కోసం సీఎంవో ఇప్పటికే ఏర్పాట్లు కూడా చేసినట్లు తెలుస్తోంది. దీనిపై ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. ఈ సమావేశంకు వైద్యులు కొన్ని డిమాండ్ లు పెట్టినట్లు తెలుస్తోంది. 1. ఇరువైపుల వారు ప్రత్యేకంగా వీడియో గ్రఫీ రికార్డు చేసేలా అనుమతివ్వాలి. 2. సమావేశం కాగానే వీడియో ఇవ్వడానికి అనుమతి ఇవ్వాలి 3. సమావేశంకు హాజరైన వారంతా సంతకం చేసిన కాపీని ఇవ్వాలి. మీటింగ్ ఆఫ్ మినిట్స్ ను రికార్డు చేసేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని అనుమతించాలనే డిమాండ్ లను చేశారు. ఇదిలా ఉండగా.. ఆగస్టు 6 న చోటు చేసుకున్న ట్రైనీ డాక్టర్ హత్యాచారం దేశ వ్యాప్తంగా ప్రతి ఒక్కర్ని కంటతడి పెట్టించిందని చెప్పుకొవచ్చు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, పీఎం మోదీ,సుప్రీంకోర్టు.. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు కూడా దీనిపై స్పందించారు. ఈ క్రమంలో ఇటీవల సుప్రీంకోర్టు సైతం కేసును విచారించి సీబీఐకు స్టేటస్ కో రిపోర్టును తమ ముందు ఉంచాలని కూడా.. తీర్పును సెప్టెంబర్ 17కు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మమతా తో వైద్యుల భేటీ మాత్రం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



వనపర్తి జిల్లా సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : తరతరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు కార్యదర్శి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లాలోని కర్నే, తాండ మామిడి తాండాలో గిరిజనులతో కలిసి ఐదు తరాలుగా వారు సాగు చేసుకుంటున్న భూములను పరిశీలించారు. తరతరాలుగా ఈ భూమిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఆ భూములను పరిశీలించి పట్టాలి ఇచ్చే విధంగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కర్నెతాండ, మామిడిమాడతాండ గ్రామాల రెవెన్యూ శివారు భూములు (ఐదు తాండాలు) 463 ఎకరాలను గత ఐదు తరాల నుంచి దాదాపు 780 గిరిజన కుటుంబాలు సాగు చేస్తున్న వీరికి పట్టాలు ఇవ్వాలని జిల్లా రెవెన్యూ యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## అనంతసాగర్ లో కుంకుమార్చనలతో గణపతి పూజ



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం అనంతసాగర్ లో ఈరోజు గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి ఆధ్వర్యంలో కుంకుమార్చనలతో గణపతి పూజ నిర్వహించడం జరిగింది. ఇందులో రజక యూత్ సభ్యులు వంచనగిరి తిరుపతి , తంగళ్ళపల్లి నరేష్, పున్నం చందర్, రమేష్, గణేష్ , రిషి ,క్రాంతి, అయ్యగారు విజయ్ కుమార్, యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది .

## హన్మకొండ మోర్చా జిల్లాకమిటీ ని ప్రకటించిన మోర్చా జిల్లా ఇంచార్జి

### డా జాడి రామరాజు నేత



హన్మకొండ సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : సెప్టెంబర్ 16 సోమవారం రోజున బీజేపీ ఎస్ సి మోర్చా అధ్యక్షులు తాడేం రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశం లో ఎస్ సి మోర్చా ను నుండి సభ్యత్వం కార్యక్రమం లో ముందు ఉండేందుకు భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా సంస్థాగత నియామకల్లో భాగంగాముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా హనుమకొండ జిల్లా ఇంచార్జి డా జాడి రామరాజు నేత హాజరై ఎస్ సి మోర్చా జిల్లా కమిటీని ప్రకటించడం జరిగింది బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆదేశాల మేరకు ఇంచార్జి డా జాడి రామరాజు నేత %ంఎ% మోర్చా జిల్లా కమిటీని ప్రకటించారు. ఈ యొక్క నియమాకాలు తక్షణమే అమలులోకి వస్తాయని జిల్లా ఇన్చార్జి డా జాడి రామరాజు నేత తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఎస్ సి మోర్చా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## టీపీసీసీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి మండల గౌడ సంఘం నాయకులు



ఆత్మకూరు వనపర్తి జిల్లా సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా ఆత్మకూరు ఉమ్మడి మండల గౌడ సంఘం నాయకులు టీపీసీసీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా గౌడ ముద్దుబిడ్డ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కు ఉమ్మడి మండల గౌడ సంఘం నాయకులు హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కేశం నాగరాజు గౌడ్. ఎం.వెంకటేష్ గౌడ్.ఎ.ఆనంద్ గౌడ్.పిన్నంచర్ల మల్లేష్ గౌడ్. గణేష్ గౌడ్. ఎ.నరసింహ గౌడ్.లోకేష్ గౌడ్ కృష్ణయ్య గౌడ్. పీ నర్సింహులు గౌడ్. ఎ.తిరుపతన్న గౌడ్. రామచంద్రి గౌడ్. ఏ ఉమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపి డా. కడియం కావ్య.



హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించారు.

# సీఎం సహాయ నిధికి శ్రీకాకుళం మాజీ సైనికుల సాయం

### కేంద్రమంత్రి కి చెక్కు అందజేసిన మాజీ సైనికులు




శ్రీకాకుళం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వరదలు బీభత్సాన్ని సృష్టించాయి. అలా తల్లడిల్లిన వరద బాధితులు సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి శ్రీకాకుళం జిల్లా మాజీ సైనికులు తమ ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ద్వారా తమ విరాళాన్ని చెక్కు రూపంలో అందజేసినట్లు డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కేంద్రమంత్రి మాట్లాడుతూ నేను ఇప్పటికీ ఎలక్షన్ ముందు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉన్నానని మరొక్కసారి ఒక్కి నొక్కానించారు. పెద్ద రెల్లి వీధిలో ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్ కమ్యూనిటీ హాల్ ను ఆధునికరించడానికి కట్టుబడి ఉన్నానని, పలాసలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు గట్టిగా అడుగులు పడుతున్నాయని, జిల్లాలో అమర జవాన్ స్తూపం తలమానికంగా నిర్మిస్తానని, జిల్లా నుంచి ఆర్మీ లో జాయిన్ అవ్వడానికి కావలసిన రిసోర్స్ తయారు చేస్తానని మరీ ముఖ్యంగా స్టేట్లో కార్పొరేషన్ ఏర్పాటుకు తనవంతు కృషి చేస్తానని తాను మరొక్క సారి సభా ముఖం గా తన నిబద్ధతను మరొకసారి తెలియపరిచారు. ఏ విషయంలోనైన మాజీ సైనికులకు నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా విరాళాలను మాజీ సైనికులు, వీరనారిమణులు మరియు వారి కుటుంబ సభ్యులు స్వచ్ఛందంగా విరివిగా ఇచ్చి తమ ఆపన్న హస్తమును వరద బాధితులకు అందించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ బృహత్కార్యములో తమతో అనుబంధంగా ఉన్న 16 యూనియన్లు తమవంతున సహాయం చేశాయని అందులో ముఖ్యంగా పలాస కాశీబుగ్గ యూనియన్ 1,16,000 అలాగే పాతపట్నం యూనియన్ 48,713 అత్యధికంగా ఇచ్చాయని మిగతా యూనియన్ లు అన్నీ కలిసి 3,35,403 మొత్తం గా 5,00,116 రూపాయలు సుమారు 700 మంది విరాళాలు ఇచ్చారు అని అధ్యక్షులు పూర్ణ చంద్ర రావు కటకం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం చైర్మన్ వెటరన్ గ్రూప్ కెప్టెన్ పి.ఈశ్వరరావు, ప్రెసిడెంట్ పూర్ణ చంద్ర రావు కటకం, పలాస కాశీబుగ్గ ప్రెసిడెంట్ ఐ.మన్మధరావు, పాతపట్నం ప్రెసిడెంట్ టి. రామారావు, టెక్కలి ప్రెసిడెంట్ జి.సోమేశ్వరరావు, ఆమదాలవలస ప్రెసిడెంట్ ఎస్.అవతారం, రాజాం ప్రెసిడెంట్ ఎన్.సురేష్, పాలకొండ ప్రెసిడెంట్ డీ.పాపి నాయుడు, దోకులపాడు ప్రెసిడెంట్ ఆర్. యుగంధర్, చిన్న మురహరిపురం ప్రెసిడెంట్ ఇ.పోలయ్య, పెద్దమురహరిపురం ప్రెసిడెంట్ కె. దేవదాస్, కవిటి ఉద్దానం ప్రెసిడెంట్ మల్లా రామారావు, పొన్నాడ ప్రెసిడెంట్ ఎల్.వెంకట్రావు, పరీద్ పేట ప్రెసిడెంట్ ఎస్.అప్పారావు, కనిమెట్ట ప్రెసిడెంట్ ఎ.చంద్రరావు ఇబ్రహీంబాద్ ప్రెసిడెంట్ ఎస్.పూర్ణచంద్రరావు, సింగుపురం ప్రెసిడెంట్ పొట్నూరు గోవిందరాజు, సతివాడ నుంచి సి ఎచ్ రామారావు, డిస్ట్రిక్ట్ ఎక్స్ సర్వీస్ మెన్ ఫెడరేషన్ శ్రీకాకుళం గౌరవ చైర్మన్ ఎస్.ఎస్. ఎల్.మూర్తి, గౌరవ ప్రెసిడెంట్లు బర్రి సంజీవరావు, తమ్మినేని కృష్ణారావు, ఎస్. లక్ష్మణరావు, తర్రా కృష్ణారావు,వైస్ ప్రెసిడెంట్ వి. సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి పి. మురళీధర్ రావు సహాయ ప్రధాన కార్యదర్శి ఎస్.రామకృష్ణ కోశాధికారి ఎమ్. సింహాచలం మహిళా కార్యదర్శులు ఎ.లక్ష్మీ, కె.జగ్గమ్మ మరియు జిల్లా నలుమూలల నుంచి మాజీ సైనికులు మరియు వీర నారీమణులు పాల్గొన్నారు.

## ఏకదంత యూత్ అసోసియేషన్వారి ఘనంగా నిమజ్జన కార్యక్రమం

-30 వేలకు మొదటి లడ్డును దక్కించుకున్న ఖాజా భాయ్

-21 వేలకు రెండో లడ్డును దక్కించుకున్న సున్నం సాయి కుమార్ ముదిరాజ్





కుత్బుల్లాపూర్ ,సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ పోచమ్మ బస్తీ లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏకదంత యూత్ అసోసియేషన్ వారి ఘననాతుడి నిమజ్జన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ గణనాథుడి నిమజ్జన వేడుకకు ముఖ్య అతిథిగా ప్రజా జ్వాల సీఈఓ సుగ్రీవుడు పాల్గొన్నారు ఈ వేడుకల్లో భాగంగా గణపతి లడ్డులను అసోసియేషన్ సభ్యులు వేలం పాట వేశారు. ఈ పాటలో మొదటి లడ్డును దేవేందర్ కట్టమైసమ్మ బస్తికి చెందిన అంబదాస్ కుమారుడు ఖాజా భాయ్ 30 వేలకు దక్కించుకొగా, రెండో లడ్డును జగద్గిరిగుట్టకు చెందిన సున్నం సాయికుమార్ ముదిరాజ్ 21 వేలకు దక్కించుకున్నారు. అనంతరం నిర్వహించిన లడ్డు లాటరీలో సున్నం లక్ష్మి విన్నర్ నిలిచి లడ్డును దక్కించుకున్నారు.. వీరికి అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో సత్కరించి లడ్డులను అందజేశారు. ఈ నిమజ్జనం వేడుకల్లో చిన్నారులు, యూత్ సభ్యులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. తదనంతరం కూకట్పల్లి ఐడిఏల్ రంగాధముని చెరువులో గణేశుని నిమజ్జనం చేసి గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ వేడుకల్లో ఏకదంత యూత్ సభ్యులు, బస్తీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి గోప్ప సహాయం చేసిన కానిస్టేబుల్ పరకాల చలపతి




హసన్ పర్తి మండలం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : తేది 14-9-2024 రెండవ శనివారం రోజున తల్లితండ్రుల సందర్శన రోజు కాబట్టి మాచిన్న పాప ప్రతిభ జ్యోస గౌలిదొడ్డి గురుకులానికి రంగారెడ్డి జిల్లాకు వెళ్ళి తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో కాజీపేట నుండి మా గ్రామం పెంబర్తి కి నా మోటార్ వెహికల్ పై రాత్రి 12-30 గంటలకు నేను నా భార్య జ్యోత్స్న, నా కుమార్తె సాత్విక వస్తున్నాము వడ్డేపల్లి చెరువు కట్ట శివాలయం వద్దకు రాగానే నా బైకు ఒక్కసారిగా ఆగిపోయింది, కిక్కు కొట్టగానే స్టార్ట్ అవుతుంది ఆగి పోతుంది ముందుకు వెళ్లడం లేదు అది గమనించిన కాజీపేట పోలీస్ కానిస్టేబుల్ పరకాల చలపతి గారు కాజీపేట నుండి కెయుసి వైపు వెల్లుచున్నాడు తన పల్సర్ బైకు ఆపి ఏమైందండి బైకు స్టార్ట్ అవుత లేదా పెట్రోలు అయిపోయిందా అని అడిగి తెలుసుకొని మీ బైకు నాకు ఇవ్వండి నా బైకు పై మీరూ ఇంటికి వెళ్ళండి రేపు ఉదయం తీసుకుంటా అని తన పల్సర్ బైకు మాకు మేము ఏమి పరిచయం లేకున్నను కుడా ఇచ్చి ఇంటికి వెళ్ళిన తర్వాత ఫోన్ చేయండి అని చెప్పి ఫోన్ నెంబర్ ఇచ్చి ఆ అపరాత్రి ఒక దేవుడిలాగ వచ్చి మా ఇంటికి క్షేమంగా ఇంటికి వచ్చేటట్లు సహాయసహకారాలు అందించిన ఇది చలపతి కి మా కుటుంబ పక్షాన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది

## ఎన్టీపీసీ లో అధికారిక భాష హిందీ పై విస్తృత ప్రచారం....



రామగుండం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) :రామగుండం ఎన్టీపీసీ లో హిందీ పక్షం-2024 ప్రారంభోత్సవం, అధికారిక భాష హిందీని విస్తృతంగా ప్రచారం చేసే లక్ష్యంతో ప్రతి సంవత్సరం వలె, 14-28 సెప్టెంబర్, 2024 వరకు రామగుండం ఎన్టీపీసీలో నిర్వహించబడుతోంది. హిందీ సందేశాన్ని ప్రజలకు వ్యాప్తి చేసే లక్ష్యంతో, హిందీ దినోత్సవం, హిందీ పక్షం రోజులను 14.సెప్టెంబర్.2024న. కేంద్ర హోం, సహకార మంత్రి, భారత ప్రభుత్వం అమిత్ షా ప్రారంభించారు. కేంద్ర హోం మంత్రి అధ్యక్షతన హిందీ దినోత్సవం, నాల్గవ అఖిల భారత అధికార భాషా రెండు రోజుల సదస్సు న్యూఢిల్లీలో నిర్వహించబడుతోంది, దాని క్రింద వివిధ సెమినార్లు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంలో ప్రాజెక్ట్ హెడ్ కేదార్ రంజన్ పాండు, హిందీ ప్రచారానికి హిందీ దినోత్సవ సందేశాన్ని విడుదల చేస్తూ, హిందీ ప్రాముఖ్యతపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. హిందీ భాషను స్వచ్ఛందంగా స్వీకరించాలని ఆయన కోరారు, తద్వారా మనం కలిసి దేశంలోని భాషా సంస్కృతిని అద్భుతమైన హిందీ భాష యొక్క సాంస్కృతిక గుర్తింపుతో సుసంపన్నం చేయవచ్చు. హిందీ భాషను అగ్రగామిగా నిలిపేందుకు రామగుండం ఎన్టీపీసీ వినూత్న



కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ కాలంలో పిల్లలు, ఉద్యోగులు, పాత్రికేయులు, సి ఐ ఎస్ ఎఫ్, ఐ సి ఎచ్ మొదలైన అన్ని వాటాదారుల కోసం వివిధ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ ప్రయత్నం అధికారిక భాష హిందీని ప్రచారం చేయడంలో సహాయకారిగా ఉంటుంది, ఏవైనా ఇతర ప్రశ్నల కోసం ని సంప్రదించాలని కోరారు.

## ఏపీలో గ్యాస్ డెలివరీ ఛార్జీల ప్రకటన !

### 5 కిలోమీటర్ల లోపు ఉచితం- ఆ తర్వాత ఛార్జీలు

రేపల్లె సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ఏపీలో గ్యాస్ సిలెండర్ డెలివరీ ఛార్జీలపై విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం మొదటి ఐదు కిలోమీటర్ల వరకూ ఎలాంటి ఛార్జీలు వసూలు చేయరన్నారు ఏపీలో ఎల్పీజీ గ్యాస్ సిలెండర్ డెలివరీ ఛార్జీల వసూలు వ్యవహారంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్యాస్ డీలర్లు వినియోగదారుల్ని డెలివరీ ఛార్జీల పేరుతో దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇవాళ కీలక నిర్ణయం తీసుకుంది.ఏపీలో గ్యాస్ సిలెండర్ డెలివరీ పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు ప్రభుత్వం తాజాగా ఛార్జీల్ని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ కమిషనర్ ఇవాళ ఓ ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం గ్యాస్ ఏజెన్సీ నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకూ ఎలాంటి ఛార్జీలు వసూలు చేయకూడదు. 5 కిలోమీటర్ల నుంచి 15 కిలోమీటర్ల వరకూ దూరానికి కేవలం 20 రూపాయలు మాత్రమే ఛార్జీలు వసూలు చేయాలి. గ్యాస్ ఏజెన్సీ నుంచి 15 కిలోమీటర్లు దాటితే మాత్రం సిలెండర్ కు 30 రూపాయలు వసూలు చేసుకునే అవకాశం కల్పించారు. సిలెండర్ డెలివరీ చేసే బాయ్ లు రవాణా పరిధిలో నివాసం ఉన్నా కూడా డెలివరీ కోసం అదనపు రుసుము వసూలు చేస్తున్నారని తరచూ ఫిర్యాదులు వస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. అందువల్ల సిలెండర్ డెలివరీ కోసం ప్రభుత్వం నిర్ణీత రుసుములు నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే వినియోగదారులకు ప్రత్యేక సూచనలు కూడా చేశారు. వీటి ప్రకారం ఇకపై వినియోగదారులు సిలెండర్ రసీదులో ఉన్న రేటు మాత్రమే చెల్లించాలి. ఐదు కిలోమీటర్ల లోపు ఎలాంటి అదనపు మొత్తం చెల్లించాల్సిన అవసరం లేదని, ఆ పైన మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ఛార్జీలు చెల్లించాలని సూచించారు.డెలివరీ బాయ్ ప్రభుత్వం అనుమతించిన దాని కంటే ఎక్కువ రుసుము వసూలు చేస్తే సంబంధించి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు లేదా జిల్లా పౌరసరఫరాల అధికారి లేదా సేల్స్ అధికారికి తగు ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ సూచించారు. అలాగే ఎల్పీజీ వినియోగదారులు ఇవే అంశాలపై టోల్ ఫ్రీ ద్వారా 1967 ద్వారా ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్లోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు. అలాగే ఆయిల్ కంపెనీ టోల్ ఫ్రీ నంబర్ 1800233555కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అలా వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు .

## వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు విరాళం



రేపల్లె సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ఇటీవల కృష్ణా నదికి వరదలు తినకరణంగా అనేక ప్రాంతాలు జలమయమై గుంటూరు కృష్ణాజిల్లాల ప్రజలు తీవ్రంగాస్ పోవడంతో ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు దాతలకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో నగరం మండలం సజ్జావారిపాలెం గ్రామానికి చెందిన డాక్టర్ దేవభక్తుని దేవి గారు వరద బాధితులను ఆదుకునేందుకు లక్ష విరాళం ప్రకటించారు సోమవారం స్థానిక రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ స్వగృహంలో వారి సోదరుడుఅనగాని శివప్రసాద్ ప్రవాస భారతీయురాలు దేవభక్తుని దేవి చెక్కును అందజేశారు .

## జాతీయ రహదారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు

### -టిడిపి మండల ఎస్టీసెల్ అధ్యక్షులు కణితి మధు



ఎటపాక సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లాఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామం సెల్ టవర్ వెనకాల ఉన్న కాలనీ మట్టి కాలువ రోడ్డుకు తూములను సీనియర్ ఇంజనీర్ వేణు ఏర్పాటు చేశారు.ఎన్నో ఏళ్లగా ఉన్న సమస్యను సీనియర్ ఇంజనీర్ వేణు సిబ్బందికి తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కణితి మధు సమస్యని తెలియపరచగా సానుకూలంగా స్పందించి తూములు ఏర్పాటు చేసి ఎన్నో ఏళ్ల కాలనీ ప్రజల సమస్యలు తీర్చినందుకు జాతీయ రహదారి ఎన్.హెచ్ 30 సిబ్బందికి లక్ష్మీపురం కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుద్దుల సీతారామయ్య, బుద్దుల భద్రయ్య,కట్టా నాగేశ్వరరావు,కాదులూరి రాము,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో 134వ దసరా శరన్నవరాత్రి మహొత్సవముల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



వైయస్ఆర్ కడప జిల్లా, ప్రొద్దుటూరు సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరులో 134వ శరన్నవరాత్రి మహొత్సవములు 3/10/24 నుండి 13 /10/ 24 వరకు ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగనున్నాయి.దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సెప్టెంబర్ 15 అనగా ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయినటువంటి బుశెట్టి రామ్మోహన్ రావు గారు ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి 134వ సంవత్సర సందర్భంగా శరన్నవరాత్రుల్లో ప్రతిరోజు రాత్రి వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది అని చెప్పారు, అలాగే చీరాల వారి లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని చెప్పారు,ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవి, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మురికి సుబ్రహ్మణ్యం, కోశాధికారి మిట్టా శంకర్, ఆర్యవైశ్య సభ పట్టణాలయ కార్యదర్శి మేడ మధుసూదన్ మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో నట్టేట్లే మునిగిన చిట్టి గిద్ద గ్రామ రైతు బక్కని నరసింహులు..!!

రైతులకు నకిలీ విత్తనాలు ఇచ్చే కంపెనీ...హైబ్రిడ్ మై సీడ్స్. 858. మొక్కజొన్న..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని చిటిగిద్ద గ్రామంలో బక్కని నర్సింలు అనే రైతుకు హైబ్రిడ్ మైజ్ సీడ్స్. 858 మొక్కజొన్న పంట దిగుబడి రాక మొక్కజొన్న కంకులు పెరుగక నకిలీమొక్కజొన్న విత్తనాలతో మోసపోయానని చిట్టి గిద్ద గ్రామ రైతు బక్కని నరసింహులు బోరుణ విలపిస్తున్నారు. పంట పొలాలు చేసుకోవడానికి రైతులు ఎంతో కష్టపడి భూములలో కిరాయిలకు ట్రాక్టర్లతో దున్నకాలు చేసుకొని 15 నుండి 20 వేల రూపాయలు ఖర్చు అవుతున్న సందర్భంగా. పత్తి పెట్టుకుందామని అనుకుంటే మందులకు డబ్బులు లేక మొక్కజొన్న పంట పెట్టుకొని బతుకుదామని నరసింహులు కుటుంబ సభ్యులతో కలుపు కథలతో మొక్కజొన్న పంట పెట్టుకొని చూస్తే బుట్ట చిన్నగా సన్నగా వచ్చింది కానీ వాటికి ఇత్తులు పుట్టడం లేదనికాయడం లేదని ఆయన రోధిస్తున్నాడు 1..ఎకరా పొలంలో మొక్కజొన్న పంట వేసి పాడు చేస్తున్న హైబ్రిడ్ కంపెనీలను ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు నర్సింలు ఆవేదన చేస్తున్నారు.రైతు ప్రతి సంవత్సరం ఎండ అనక, వాన అనగా,చలి అనక, సంవత్సరం మొత్తం కుటుంబ సభ్యులు మరి కూలి వారితో పని చేయించి కష్టపడితే పంట సరిగా పండితేనే సరైన ఆదాయం రాదు ఇంకా ఇలాంటి నకిలీ విత్తనాలతో సాగు చేస్తే వారి పరిస్థితి ఇంకా ఘోరమైన పరిస్థితులు దయ నియంగం ఉంటుంది...అందుకే రైతులకు కూడా సరియైన యూనియన్లు ఉంటే పరిష్కారం అయ్యే పరిస్థితి ఉంటుందని రైతులు ఆవేదన చిందుతున్నారు .హైబ్రిడ్ మైజ్ సీడ్స్ డిస్ట్రిబ్యూటర్ రాఘవేందర్ రెడ్డి కి ఫోన్ చేసి మొక్కజొన్న నకిలీ విత్తనాలను సమాచారం కొరకు ఫోన్ చేసి మాట్లాడితే డిస్ట్రిబ్యూటర్ రాఘవేంద్ర రెడ్డి నేను వచ్చి పరిశీలిస్తానని గత నెల రోజుల క్రితం వచ్చి పంటను పరిశీలించి వెళ్లారు. మళ్లీ మొక్కజొన్న కాపు కాసిన తర్వాత వచ్చి పరిశీలిస్తాన్ని చెప్పారు. బుట్ట కాసిన తర్వాత రైతు నర్సింలు ఫోన్ చేస్తే రాఘవరెడ్డి వికారాబాద్ జిల్లాలోని ప్రతి గ్రామంలో మొక్కజొన్న శిశు అందరికి ఇచ్చాము ఏ రైతు దగ్గర పంట నష్టం కాలేదు కానీ నీ దగ్గర ఎందుకు అయిందో నాకు అర్థం కావడం లేదని ఆయన కానిపోని మాటలు మాట్లాడి ఫోన్ పెట్టేశారు. తర్వాత మళ్లీ ఫోన్ చేస్తే ఫోను లిఫ్ట్ చేయకుండా రోజులు గడిపారు. అందుకని ఈ మొక్కజొన్న పంటను ఇంత నాశనం చేసిన హైబ్రిడ్ కంపెనీ నిజమని పై చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయాలని రైతు బక్కని నరసింహులు అధికారులను కోరుచున్నారు. మండల పరిధిలోని అగ్రికల్చర్ అధికారికి ఫోన్ చేసి సమాచారం తెలుసుకుందామంటే ఆదివారం రోజుమా ఫోన్లు బందు పెడతామని అధికారి సమాచారం ఇచ్చారు. మా సమస్యలు ఎవరికి చెప్పాలో ఏమి చేయను అర్థం కాక 1... ఎకరా పొలానికి 15,000 నుండి 20 వేల రూపాయలు మసాలాలకు మందులకు కూలీలకు ఖర్చు చేస్తున్న రైతులు అందుకు ఇంత పంతం నష్టం చేసిన హైబ్రిడ్ కంపెనీ వారిపై చర్యలు తీసుకొని నాకు పంట నష్టం అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని నరసింహులు తెలిపారు.



# అంతర్జాతీయ ఓజోన్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు



హసన్ పర్తి మండలంసెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : అంతర్జాతీయ ఓజోన్ డే సందర్భంగా రీజినల్ సైన్స్ సెంటర్ హనుమకొండ నందు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో సుజాత విద్యా నికేతన్ హసన్ పర్తి విద్యార్థిని కే. హర్షిని తృతీయ బహుమతి సాధించడం జరిగినది. ముఖ్య అతిథులు: ఎన్ఐటి అసిస్టెంట్ ప్రొఫెసర్ పెరుగు శ్యామ్, హనుమకొండ జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస స్వామి, వరంగల్ సైన్స్ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, హాజరై బహుమతిని అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ, విద్యార్థులు ఇతరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని నడిబొడ్డున గణనాథుల సాక్షిగా అధికార కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల చిల్లర రాజకీయం...



రామగుండం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : స్థానిక రామగుండం కార్పోరేషన్ , గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఫ్లెక్సీ హోల్డింగ్ కు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సెప్టెంబర్ 10 తారీఖు నుండి సెప్టెంబర్ 17వ. తేదీ వరకు రోజుకు 1000 రూపాయల చొప్పున చెల్లించి ఫ్లెక్సీ బోర్డులను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, 15 సెప్టెంబరు రాత్రి గోదావరిఖని పట్టణం నుండి నిమజ్జనానికి తరలుతున్న గణనాథులకు స్వాగతం పలుకుతూ, ఎన్సీపీ పార్టీ నాయకులు ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం జరిగిందని, 16వ. తారీఖు ఉదయం 11 గంటల వరకు ఉన్న ఫ్లెక్సీని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిపక్ష పార్టీ ఎన్సీపీ ఫ్లెక్సీలకు అనుమతి ఉన్నా, అకారణంగా ఏజెన్సీని బెరింపులకు గురిచేస్తూ, ఎన్సీపీ పార్టీ ఫ్లెక్సీపై కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారని, ఇదేమని ప్రశ్నిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు బెదిరింపులు గురిచేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామంటూ కార్యకర్తలను బెదిరిస్తున్నారని, ప్రతిపక్షం... అధికార పక్షం ... రెండు ఉంటేనే ప్రజాస్వామ్యం అని,అసలు ప్రతిపక్ష పార్టీలు కనపడకూడదు అంటే అది రాచరికమా..? డిక్టేటర్ షిప్ ఆ...? అని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోవు కార్పోరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని, గణనాథుల నిమజ్జనానికి తరలుతున్న సందర్భంగా పోలీసులకు సహకరించాలని ,ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేయలేదని, ప్రజలను ఇబ్బంది పెట్టే కార్యక్రమం ఎన్సీపీ పార్టీ ఎన్నడూ చేయదని అన్నారు. ఈ సందర్భంగా ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు , నాగుల శివకుమార్, మొలుగూరి మహేష్, యండి.ముజాహిద్, తాటిపల్లి ప్రవీణ్ తదితరులు అసహనం వ్యక్తం చేశారు.

# మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను విరమించుకోవాలి

-తక్షణమే ఎన్ఎంసీకి రాసిన లేఖను వెనక్కి తీసుకోవాలి

-కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన దద్దాల



కనిగిరి సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : రాష్ట్రానికి ఎంబీబీఎస్ సీట్లు వస్తుంటే సంతోషించాల్సిందిపోయి అవసరం లేదంటూ కూటమి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం చాలా దారుణమనికనిగిరి నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మెడికల్ కాలేజీలు ప్రైవేటు పరం చేయటం ద్వారా పేద విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏనాడూ ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కట్టలేదని, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కేంద్రం నుంచి అనుమతులు తీసుకొచ్చి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టింది గుర్తు చేశారు.మంచి వైద్యం అందుకోవడానికి ఏ కుటుంబం కూడా ఆస్తులు అమ్ముకునే పరిస్థితి రాకూడదనే ఉద్దేశ్యంతో ఆనాడు వైయస్సార్‌సీపీ ప్రభుత్వం విప్లవాత్మక సంస్కరణలు తీసుకొని వచ్చి ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో రూ.8,480కోట్లతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలను ప్రారంభించామని తెలిపారు.దీనివల్ల ప్రభుత్వానికి ఏ రకంగా నష్టం వస్తుందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.2023-24 సంవత్సరాల్లో 5 కాలేజీల్లో తరగతులు ప్రారంభం కావడం తద్వారా 750 ఎంబీబీఎస్ సీట్లు అదనంగా రాష్ట్రానికి వచ్చాయన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం వెళ్తే ఈ ఏడాదిలోనే మరో 5 కాలేజీలు మదనపల్లె, పులివెందుల, ఆదోని, మార్కాపురం, పాడేరుల్లో మరో 750 సీట్లు అందుబాటులోకి వచ్చేవని తెలిపారు. ఇప్పటికైన కూటమి ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేకను వెనక్కి తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు...

-నిఘా నీడలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర....

-లక్షెట్టిపేట, మంచిర్యాల నిమజ్జననం జరిగే, శోభయాత్ర రూట్ ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్....







రామగుండం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ లో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. సోమవారం లక్షెట్టిపేట్ రాయపట్నం బ్రిడ్జ్ వద్ద, మంచిర్యాల పట్టణం లో నిమజ్జన శోభ యాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్, మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.మంచిర్యాల జోన్ పరిధిలో వినాయక నిమజ్జనం, శోభయాత్ర బందోబస్తు గురించి ఏసీపీలు -04, సీఐ, ఆర్ ఐ లు -14,ఎస్ఐ ,ఆర్ ఎస్ఐ లు ౦19, ఏఎస్సై, హెడ్ కానిస్టేబుళ్లు -183, పోలీస్ కానిస్టేబుల్ -366, మహిళా కానిస్టేబుళ్లు -29, హోంగార్డ్స్ 75, ఏఆర్ సిబ్బంది-15, ట్రాఫిక్ సిబ్బంది -17, స్పెషల్ పార్టీ సిబ్బంది-20, ట్రైని కానిస్టేబుల్-100 మొత్తం -842 మందితో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని, మంచిర్యాల జోన్ పరిధిలో 2307 వినయక విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది అని, అట్టి విగ్రహాలను 7 నిమజ్జన ప్రాంతాలు రాయపట్నం బ్రిడ్జి గూడెం, గోదావరి పుష్కర ఘాట్ లక్షెట్ పేట్, గౌతమేశ్వర టెంపుల్ మంచిర్యాల, ఇంటెక్ వెల్ సీతారాంపల్లి, ఇందారం, గోదావరి బ్రిడ్జి, పెద్ద చెరువు చెన్నూర్, పోచమ్మ చెరువు బెల్లంపల్లి లలో నిమజ్జనం చేయడం జరుగుతుందని పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, ఫ్లాట్ ఫామ్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీల పై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, లక్షెట్టి పేట్ సీఐ నరేందర్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, హిందూ విశ్వపరిషత్ అధ్యక్షులు దీపేష్ రెన్వ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో చేసిన 6 వాగ్దానాలలో 100 రోజుల్లో 5 అమలు చేశా - ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా ఎన్నికల సమయంలో చేసిన 6 వాగ్దానాలలో 5 అమలు చేశామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన 100 రోజులైన సందర్భంగా ఏలూరు ఎంపీ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 1) వర్జీనియా పొగాకు రైతులకు 110 కోట్ల లబ్ధి. 2) పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2,500 కోట్లు నిధులు. 3) వందే భారత్ ఎక్స్ ప్రెస్ కు ఏలూరు లో నిలుపుదల. 4) ఏలూరు లో జాబ్ మేళా 566 మందికి ఉద్యోగ నియామక పత్రాల అందచేత. 5) పామాయిల్ దిగుమతులపై 27.5% సుంకం విధింపు ద్వారా పామాయిల్ రైతులకు టన్నుకు ధర షుమారు 16,500/- తో పాటుగా దేశవ్యాప్తంగా వంటనూనె గింజలు పండించే రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 6వ అంశం త్వరలోనే చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తామన్నారు. బాస్మతి రైస్ తో పాటుగా వివిధ రకాల పంటల ఎగుమతులపై 20 శాతం ఎగుమతి సుంకం విధింపు ప్రక్రియ 2సంవత్సరాలు పడుతుందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ని కలసి మాట్లాడానని, నీతి ఆయోగ్ సభ్యులతో పలుమార్లు వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడామన్నారు. దానిని మూడుక నెలల్లో పూర్తిచేశామన్నారు. జిల్లాలో స్కిల్ సెన్సస్ చేస్తామని, రీసెర్చ్ సెంటర్ ను ఢిల్లీలో పెట్టామని, పామాయిల్ రైతులకు ఇంక్యుబేషన్ సెంటర్ తీసుకొస్తామన్నారు. మనకు ఎంతో సహకరిస్తున్న కామర్స్ సెక్రటరీ సునీల్ బర్త్వల్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు నామీద పెట్టుకున్న ఆశలను నెరవేరుస్తానన్నారు. తదుపరి వేలాదిగా తరలివచ్చిన పామాయిల్ రైతులు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఎడ్లబండి ప్రతిమను అందించి భారీ గజమాలతో బొకేలతో సత్కరించారు. తెలుగుదేశం జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అవిరళ కృషి చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను అభినందించారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ 100 రోజుల పాలన లోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఎంపీని అభినందించారు. పామాయిల్ రైతు సంఘాల నాయకులు ఆచంట సూర్య నారాయణ, బొబ్బా వీరరాఘవ రావు, ఉండవల్లి వెంకట్రావు, వంకినేని రామరాజు క్రాంతికుమార్ రెడ్డి, పెనుమత్స రామరాజులు మాట్లాడుతూ పనిచేసే ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, పనిచేసే ఉప ముఖ్య మంత్రిగా పవన్ కళ్యాణ్, పనిచేసే ఎంపీగా పుట్టా మహేష్ కుమార్ ఉండటం ఏలూరు జిల్లా వాసుల అదృష్టం అన్నారు.

# రామగుండం పట్టణంలో పలు డివిజన్లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పలు వినాయక మండపాలను సందర్శించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్.....



రామగుండం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) :సోమవారం పలు డివిజన్ లో వినాయక చవితి ని పురస్కరించుకొని, గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు కాలనీ వాసులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పర్యటిస్తూ పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుడికి కొబ్బరికాయ కొట్టి మొక్కుబడి చెల్లించి, గణనాథుని కరుణతో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కి యూత్ సభ్యులు పెద్దమనుషులు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పెద్ద మనుషులు, తదితరులు పాల్గొన్నారు.

# అద్వైత కంటి దవాఖాన డా..అనిల్ కుమార్ దంపతులకు సన్మానం

బీజేపీ నాయకులు తీగల అశోక్ గౌడ్



జూలపల్లి, సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామం లో శ్రీ లక్ష్మి గణేష్ యూత్ వాళ్ళు గత పది సంవత్సరాల నుండి నెలకొలపుతున్న గణేశుని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతి సారి అన్న ప్రసాద కార్యక్రమాన్ని తమ స్వంత ఖర్చులతో నిర్వహిస్తున్న కరీంనగర్ అద్వైత కంటి దవాఖాన డా. అనిల్ కుమార్ దంపతులను అభినందిస్తూ మిమ్మల్ని స్ఫూర్తిగా తీస్కొని మీలాంటి ఉన్నతమైన వ్యక్తులు గ్రామాలల్లో జరిగే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మద్దతుగా నిలుస్తు వారి వంతు సహాయ సహకారాలు అందించాలని కోరుతూ బీజేపీ నాయకులు తీగల అశోక్ గౌడ్ శాలువాతో దంపతులిద్దరినీ సత్కరించడం జరిగింది....

# మానవత్వం పరిమళించిన వేళ...

-మేమున్నామని...నీకేం కాదని భరోసా.....

-చిన్నారి సిరి చికిత్సకు "శ్రీ సీతారామ సేవా సమితి" చేయూత..



రామగుండం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) :ఆ చదువుల తల్లి చిన్నారి...సిరి ని బతికించుకోవడం కోసం ఆ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను చూసి.. మేమున్నామని నీకేం కాదని, రామగుండం ఎన్టిపిసి కి చెందిన "శ్రీ సీతారామ సేవా సమితి" ముందుకు వచ్చారు. మానవత్వంకు ఊపిరి పోసి బతికించారు. ఆపదలో ఉన్న వారికి తోడు నీడగా, అండగా నిలబడుతూ, సమాజ సేవలో ఆదర్శంగా నిలుస్తున్న "సీతారామ సేవాసమితి" మహిళలు సోమవారం నాడు చిన్నారి సిరి చికిత్స కు చేయూత అందించారు. రామగుండం నగరపాలక సంస్థ 3వ. డివిజన్ జంగాలపల్లి కి చెందిన నిరుపేద కుటుంబం కూనారపు పోశం - వెంకటలక్ష్మి దంపతుల ప్రాణం అయినా ఆ చిట్టి తల్లి సిరిని విధి చిన్న చూపు చూసింది. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న సిరి చికిత్సకు ఆ నిరుపేద తల్లిదండ్రులు ఇప్పటికే ఉన్నదంతా ఊడ్చి పెట్టారు. ఇక ఆ దేవుడి మీద భారం వేసి దాతల కోసం ఎదురుచూస్తున్నారు. సిరి పరిస్థితి తెలిసి చలించిన, "శ్రీ సీతారామ సేవా సమితి" సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, మందల రమాదేవి, కొండు రమాదేవి, కొప్పుల శ్రీనివాస్ లు మిగతా సభ్యుల సహకారంతో సోమవారం నాడు రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి, అండగా నిలిచారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆ తల్లిదండ్రులకు గుండె ధైర్యంగా భరోసా కల్పించారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ. దాతలు ఎవరైనా చేయి చేయి కలిపి ముందుకు వస్తే చదువుల తల్లి సిరి ని బతికించిన వారవుతారని, ఆ తల్లిదండ్రులకు ఆదుకునేందుకు తోచిన సహాయం అందించాలని కోరారు.


# అమరచింతలో ఘనంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం సాయంత్రం స్థానిక మసీదు వద్ద మీలాద్- ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అసర్ ముబారక్ ద్వారా మైనుద్దీన్, ఘని, ఇబ్రహీం, సమీ మహ్మద్ ప్రవక్త కేశాలను ప్రదర్శించారు. కుల మతాలకతీతంగా మసీదులో మహ్మద్ ప్రవక్త కేశాలను దర్శించుకున్నారు. కొన్ని వందల ఏళ్ల క్రితం మక్కకు వెళ్లి ప్రవక్త కేశాలను తీసుకొచ్చి ఇక్కడ ప్రదర్శనకు ఉంచినట్లు ఇబ్రహీం తెలిపారు. ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులు మహిళలు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు.

# పెరియార్ జయంతిని ఘనంగా జరుపుకోవాలి....

సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్....





రామగుండం సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ఆధునిక సామాజిక విప్లవకారుడు పెరియార్ జయంతి వేడుకలను రాష్ట్రమంతా ఘనంగా జరుపుకోవాలని, " సమతా సైనిక దళ్ "రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పెరియార్ ఒక యోధుడని, తనజీవితపు చివరి ఘడియల వరకు సామాజిక మార్పు కోసం, సమానత్వం కోసం, ప్రజలలో ఆత్మగౌరవాన్ని, హేతువాదాన్ని, మానవత్వాన్ని నింపడం కోసం కృషి చేశారన్నారు. అతను తనకున్న అన్ని వనరులను భౌతిక, మానసిక, నైతిక , ప్రజల కోసమే వెచ్చించారని, తన సంపాదనంతటినీ అనేక సేవా సంస్థలకు ఇచ్చి, తాను నమ్మిన సామాజిక మార్పు ప్రజలలో తెచ్చేందుకు తుది శ్వాస వరకు పోరాడారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏండ్లు దాటినప్పటికీ మనువాద వారసులు రాజ్యాంగ యంత్రాంగాన్ని ఇంకా తమ గుప్పిట్లో ఉంచుకొని, వ్యవస్థను శాసిస్తూ దుష్ట నీతులతో బహుజనులను ఏవిధంగా పీడించి పిప్పి చేస్తున్నదో ఆలోచించాలన్నారు. ఇప్పటికీ అవమానాలు, అక్రమాలు సహిస్తూ, భరిస్తూ బాంచలకన్న హీనంగా, దీనంగా అల్లాడిపోతున్న ఘోర దృశ్యాలను, మారణకాండను విజ్ఞులూ, విద్యావంతులూ, మేధావులూ, బుద్ధి జీవులపై తరిమి కొట్టాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు.

# అన్నా క్యాంటీన్ కు లక్ష రూపాయలు విరాళం



చీరాల సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్ కు లక్ష రూపాయల విరాళం చెక్కు ను అందించటం సంతోషదాయకమని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. సోమవారం ఎం మ్మెల్యే కార్యాలయం లో ది చీరాల బులియన్ జ్యువలరీ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టీవీ సురేష్ బాబు, సెక్రెటరీ వర్ణికల నాగేశ్వరరావు , ట్రెజరీ బి.స్వామి, జాయింట్ సెక్రటరీ ఊటుకూరి సత్యనారాయణ, గుడిమెట్ల కృష్ణమోహన్, రామకృష్ణ, వాసు తదితరులు ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య ను కలసి లక్ష రూపాయల చెక్కుని అందజేశారు.

# నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వినాయక నిమజ్జనం





వికారాబాద్ జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : ఏక్ మామిడి గ్రామంలో నవోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో లడ్డు వేలం పాటలో పెండ్లిమడుగు మొదటి లడ్డు ,శ్రీహరి 60 వేలకు రెండవ లడ్డు ముక్కు శివకుమార్ 10 ,000 రూపాయలకు . మూడవ లడ్డు ముక్కు అరుణ్ కుమార్ అన్నమయ్య. 7500 కు. నాల్గవ లడ్డు వెంకటేష్ అలంపల్లి ఐదువేల రూపాయలుకు వేలం పాటలో వినాయకుడి లడ్లను కైవసం చేసుకున్నారు. నవోదయ యువజన సంఘం సంఘ సభ్యులు వినాయక నిమర్జనాన్ని డీజే లతో ఆటపాటలతో ఘనంగా నిర్వహించుకున్నారు మహిళలు యువకులు పెద్దలు డీజే సౌండ్ దగ్గర ఎంతో సంతోషంగా డాన్సులు చేస్తూ వినాయకుడిని నిమర్జనం చేయడానికి బయలుదేరారు. గ్రామంలో ప్రతి ఇంటికి వినాయకుడి పలహారం పంచుతూ ఆనందంగా సాగనంపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో. నవోదయ యువజన సంఘం అధ్యక్షులు ముక్కు రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్పల్లి ఆనంద్, ఆలూరి అనంతయ్య (చిట్టి), డీలర్ శ్రీనివాస్ ,ముక్కు నర్సింగరావు, బహుగుణ, బట్ట అనంతయ్య, గడ్డం రాజేందర్, గౌర్రె చంద్రశేఖర్, గడ్డం ప్రవీణ్ కుమార్, ముక్కు కుమార్, దేవరంపల్లి సందీప్, ప్రదీప్, సనుగుముల వెంకటయ్య, నాకిడి. అశోక్ ప్రవీణ్, గౌర్రె అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టిన పదో తరగతి విద్యార్థిని భవ్యశ్రీ





బాపట్ల సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : బాపట్ల జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టిన పదో తరగతి విద్యార్థిని భవ్యశ్రీ ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అభినందించారు. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర పర్యావరణ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ న్యూఢిల్లీ వారు నిర్వహించిన పోస్టర్ ప్రజెంటేషన్ కాంపిటీషన్ లో జిల్లా విద్యార్థినికి జాతీయస్థాయిలో ప్రథమ స్థానం లభించింది. బాపట్ల జిల్లా కొండమంజులూరు హై స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని పంచుమర్తి భవ్యశ్రీ రూపొందించిన పోస్టర్ ప్రథమ స్థానంలో నిలిచినట్లు కేంద్ర మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ భవ్యశ్రీ కి సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో రూ.పదివేల నగదు పారితోషకాన్ని చెక్కు రూపంలో కలెక్టర్ అందజేశారు. విద్యార్థినికి జ్ఞాపికతోపాటు ప్రోత్సాహక బహుమతులను ఆయన అందజేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తే ఓజోన్ పొర క్షేమంగా ఉండి ప్రజలను కాపాడుతుందని కలెక్టర్ చెప్పారు. ప్రజలంతా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. భూమి చెట్లతో నిండి ఉంటే పర్యావరణం సుభిక్షంగా ఉంటుందనే తాత్పర్యంతో విద్యార్థిని పోస్టర్ ను చక్కగా ఆవిష్కరించిందన్నారు. విద్యార్థినీని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ ని కలెక్టర్ కుశల ప్రశ్నలు వేసి ఆసక్తికరమైన సమాధానాలు రాబట్టారు. జిల్లా కీర్తిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేసినందుకు ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఏం చదవాలనుకుంటున్నావు, పెద్దయ్యాక ఏమవుతావని కలెక్టర్ అడిగారు. ఐఏఎస్ చదవాలని అనుకుంటున్నట్లు భవ్యశ్రీ చెప్పగా మరింతగా అభినందిస్తూ.. తగిన సబ్జెక్టులను ఎలా ఎంచుకోవాలో మార్గనిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులను పలకరించి విద్యాభ్యాసం, వారి కుటుంబ నేపథ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవ్యశ్రీ మొదటి నుండి చిత్రలేఖనంలో ఆసక్తి కనబరుస్తుందని తల్లిదండ్రులు కలెక్టర్ కు వివరించారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు తెచ్చుకునేలా కృషి చేయాలన్నారు. చిత్రలేఖనంలో భవ్యశ్రీ కి ఎప్పటికప్పుడు చక్కటి సూచనలిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ అనిత, చిత్రలేఖన ఉపాధ్యాయులు టి వెంకటేశ్వరరావులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణరావు, జిల్లా పరీక్షల బోర్డు కార్యదర్శి డి ప్రసాదరావు, జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, సైన్స్ కో ఆర్డినేటర్ పవని భానుచంద్రమూర్తి, సికిందర్ మీర్జాన్, రామకోటిరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్కతల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమర్జనం

### ఆటపాటలతో డీజే సౌండ్లతో ఘనంగా నిమర్జనం ఉత్సవాన్ని నిర్వహించిన యువకులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని అర్కతల గ్రామంలో బొజ్జ గణపయ్య నిమర్జనం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ మాట్లాడుతూ అర్కతల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించడం జరిగిందని పిల్లలు యువకులు, పెద్దలు మహిళలు ఆడపడుచులు ఈ యొక్క సంబరాలలో పాల్గొని నిమజ్జనాన్ని ఆటపాటలతో గ్రామంలో వాడ వాడ గల్లి గల్లి తిరుగుతూ ఎంతో సంబరంగా జరుపుకోవడం జరిగిందని మొదటగా యువకులు పాల్గొని ఈ యొక్క ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని పేర్కొన్నారు ప్రతిసారి ఇలాగే వినాయకుడి మండపంలో తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకొని గ్రామ ప్రజలందరూ సస్యశ్యామలంగా సుఖసంతోషాలతో ఉంటూ ప్రజలందరూ ఉండాలని పేర్కొన్నారు. వచ్చే వినాయక పండగ వరకు గ్రామంలో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో కే అంజయ్య కె నాగేష్ టి విజయేందర్ పి చంటి కె సాయి టి సాయి టి యాదగిరి టి నవీన్ టి నరేందర్ కే మహేష్ పి శ్రీకాంత్ పి రాఘవేందర్ టి శివ టి శ్రీకాంత్ టి శ్రీనివాస్ బి ప్రేమ్ కుమార్ కె తుకారాం బి అశ్విని కె విహారి కె సాయికుమార్ టి శ్రీహరి విక్షపతి బి అంజయ్య వి ధనరాజ్ టి పవన్ టి సన్నీ టి శివ కె మహేష్ పి తిరుపతి మహేందర్ టి శ్రీహరి కె ప్రవీణ్ టి సురేష్ టి శ్రీనివాస్ బి బాలరాజ్ బి కే శివ గ్రామ పెద్దలు తదితరులు యొక్క సంబరాలు పాల్గొని ఘనంగా నిమర్జనం చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# డీఎస్సీ డిఎడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన 2008 డీఎస్సీ డిఎడ్ అభ్యర్థులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : 2008 డీఎస్సీ లో క్వాలిఫై అయిన ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని ప్రవేట్ డీఎడ్ అభ్యర్థులు సోమవారం నాడు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి మెమోరండం అందజేశారు ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ గతంలో డీఎడ్ 2007 .2009. ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులు 2008 డిఎస్సి లో వెలువడిన నోటిఫికేషన్ లో ప్రభుత్వ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ను కోరడం జరిగిందని కానీ ప్రభుత్వం తప్పిదం వల్ల ప్రభుత్వ డీఎడ్ అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు కానీ ప్రైవేట్ డీఎడ్ అభ్యర్థులకు 2008. డీఎస్సీలో అవకాశం ఇవ్వలేదని దీంతో అభ్యర్థులంతా కోర్టు ను ఆశ్రయించడం జరిగిందని దీంతో అభ్యర్థులంతా కోర్టు ఆర్డర్ ద్వారా 2008. డీఎస్సీలో అభ్యర్థులు అందరూ పరీక్ష రాయడం జరిగిందన్నారు 2008 డీఎస్సీలో సెలక్షన్ లిస్ట్ మెరిట్ లిస్ట్ లో పేర్లు నమోదు ఉన్నాయని ఒరిజినల్ సర్టిఫికెట్స్ కూడా వెరిఫికేషన్ చేయడం జరిగిందని ప్రవేట్ డీఎడ్ అభ్యర్థులకు కోర్టు ద్వారా సెలక్షన్ అయినా అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వకుండా విత్ ఓల్డ్ లో పెట్టి అప్పటి ప్రభుత్వం అభ్యర్థులకు అభ్యర్థులకు అన్యాయం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించడం జరిగిందన్నారు దీంతో కోర్టు ఆర్డర్ పరీక్షలు రాసిన అభ్యర్థులకు 2008 డిఎస్సి లో కోర్టు ద్వారా పరీక్షలు రాసిన అభ్యర్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 2008 డీఎస్సీలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని ప్రకటించడంతో ప్రైవేట్ డిఎడ్ అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ లో 78 మంది కి కూడా ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని ముఖ్యమంత్రి కి వివరించడం జరిగిందన్నారు దీంతో వేటనే ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం కలవ మని డీఎడ్ అభ్యర్థులకు సూచించారు 2008.డిఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కిషోర్. వెంకటేష్ .అనూష .పద్మ..సంధ్య. సునీత.మంజుల.గీతాంజలి..ప్రవీణ్ .జైపాల్ .సురేందర్ పాల్గొన్నారు..

# రోడ్డు మీదే తాగుబోతులు ఆగడాలు.



పొన్నూరు సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం రైల్వే స్టేషన్ కి వెళ్లే రహదారిలో ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద తాగుబోతుల ఆగడాలు రోజురోజుకు పెచ్చురిల్లి పోతున్నాయి. ప్రయాణికులతో పాటు సామాన్య ప్రజలు ఈ రహదారి లో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రభుత్వ వైన్ షాపు ముందే రోడ్డుపై మద్యం తాగుతూ ప్రయాణికులను ఆటంకపరుస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు మందుబాబుల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. ఈ సమస్య ప్రభుత్వం మద్యం దుకాణం ఏర్పాటు చేసిన రోజు నుంచి మొదలైంది. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోవడం వలన ఈ ప్రాంతంలో ప్రయాణించాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకొని మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్టు వేయాలని కోరుతున్నారు.

# జాబ్ మేళాలో 27 మంది ఎంపిక



రేపల్లె సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : శారద ఐ టి ఐ నందు జరిగిన జాబ్ మేళా నందు 27 మంది అభ్యర్థులు సెలెక్ట్ అయ్యారని శారద ఐ టి ఐ కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ చెప్పారు. ది 17.09.2024 వ తే టీవీదీ సోమ వారం ఉదయం 10:00 గంటల కు శారద %×ు×% నందు ప్రముఖ దివిస్ ఫార్మా కంపెనీ జాబ్ మేళా నిర్వహించినది. ఈ జాబ్ మేళా నందు %×ు×% ఎలక్ట్రీషియన్, ఫిట్టర్ మరియు డీజిల్ మెకానిక్ చదివిన 10 మంది అభ్యర్థులుసెలెక్ట్ అయ్యారు. మరియు బి.టెక్, డీఎస్సీకెమిస్ట్రీ బి ఫార్మసీ చదివిన అభ్యర్థులు కూడా పాల్గొనగా వారిలో 17 మంది అభ్యర్థుల ను సెలెక్ట్ చేసుకున్నారు. ఐటిఐచదివిన అభ్యర్థులకు నెలకు 15000/- రు. లు,%దీ.ాఏ% కెమిస్ట్రీ అభ్యర్థులకు.18000/- రు లు, బీటెక్ బి ఫార్మసీ అభ్యర్థులకు నెలకు 20000/- రు. లు తోపాటు ఇతర అలవెన్సులు, ఇతర సదుపాయాలు వుంటాయనితెలియ పర్చారు ఐటిఐ అభ్యర్థులకు వెంటనే ఉద్యోగములో చేరుటకు అపాయింట్మెంట్ ఆర్డర్ ఇచ్చారు... ఇతర డిగ్రీ ఆభ్యర్థులు త్వరలో అపాయింట్మెంట్ ఇస్తామని తెలియజేశారు . ఈ జాబ్ మేళా లో శారద ఐటిఐ కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణగారు, డివిస్ ఫార్మా కంపెనీ హెచ్ఆర్ హరికృష్ణ గారు, మరొక హెచ్ఆర్అమర్ గారు, ప్లేస్మెంట్ ఆఫీసర్ మండే ప్రసాద్ గారు,ఆవుల భుజంగరావు గారు, అభ్యర్థులు తల్లి దండ్రులు పాల్గొన్నారు...

# విద్యానగర్ వినాయకుని వద్ద అన్నదాన కార్యక్రమం



అమరచింత వనపర్తి జిల్లా సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం దగ్గర ప్రతిష్ఠించిన విద్యానగర్ వినాయకుని వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శివా నరేష్ శ్రీకాంత్ సోను దిలీప్ గౌస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విద్యానగర్ లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వినాయక మండపం వద్ద కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబుఖాన్, పోసిరి గారివిష్ణు, గాయత్రి శ్రీనివాసులు, రవి సింగ్ జ్యోతి అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. నేడు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రశాంతంగా నిమజ్జనం కొనసాగేటట్లు సహకరించాలని శివ కోరారు.

# లింగంపల్లి గ్రామంలో విగ్నేశ్వరు ని దర్శించుకున్న నవాబుపేపేట్ ఎస్సై అరుణ్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : నవాబుపేట మండల పరిధిలోని లింగంపల్లిలో జరగబోయే నిమజ్జనాన్ని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు దారి తీయకుండా అందరు అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి నిమర్జనం ఉత్సవాన్ని సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు లేనిపోని చిన్నచిన్న తగాదాలకు పోయి పెద్ద సమస్యలకు దారి తీసుకోకుండా అందరూ కలిసి వినాయకుని నిమజ్జన మహోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోవాలని ఎస్సై అరుణ్ కుమార్ పేర్కొన్నారు.

# బైక్ ఢీకొని పాదచారుడు మృతి



చీరాల సెప్టెంబర్ 16 (జనం రిపోర్టర్) : మండల పరిధిలోని జాండ్రపేట వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాదచరుడు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం వేటపాలెం నుండి చీరాల వెళుతున్న ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి రోడ్డుపై నడిచి వెళ్తున్న పాదచరుడుని ఢీకొట్టడంతో గోవిందా గుమస్తాల కాలనీకి చెందిన అన్నా బత్తిని ఫణి కుమార్ (55) అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసులు సంఘటన చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం చీరాల వైద్యశాల తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఎవడు తొలగిస్తాడో చూస్తా..సీఎం రేవంత్ వార్నింగ్




తెలంగాణ సెక్రటేరియట్‌లో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై వివాదం కొనసాగుతోంది. ఈ అంశంపై రాజకీయ దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడతారా అంటూ బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు.

తాజాగా దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.

రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా అంటూ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లేళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతామని స్పష్టం చేశారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అలాగే బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేశారు. తెలంగాణను మొత్తం దోచుకోవాలిచ, తామే దోచుకోవాలని కేసీఆర్ ఫ్యామిలీ భావిస్తోందని అన్నారు. కానీ కాంగ్రెస్ కార్యకర్తలు బండకేసి కొడతారని వాళ్లు ఊహించలేదంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో అధికారం పోయింది.. ప్రజా పాలన వచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గడీలు బద్దలై పోయాయన్నారు. బీఆర్ఎస్ నాయకుల బతుకులు దివాలా తీశాయనే వాస్తవలు కేసీఆర్‌కు అర్థం కావడం లేదని అన్నారు. ఈ క్రమంలో కొందరు నేతలు చిల్లరమల్లరగార మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గాంధీ కుటుంబ పాలన అని విమర్శిస్తున్నారనీ.. మరి వారు చేసిందేటి అంటూ ప్రశ్నించారు. త్యాగం అంటేనే సోనియాగాంధీ అన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. దేశానికి టెక్నాలజీని పరిచయం చేసిందే రాజీవ్ గాంధీ అన్నారు. కంప్యూటర్లు రాకపోతే సిద్ధిపేటలో ఇడ్లీ, వడ అమ్ముకునేవాళ్లని ఎద్దేవా చేశారు. అవినీతిపరులకు గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

# ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు



అమరావతి: రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ-2024లో వివరించారు. ఈరోజు(సోమవారం) గుజరాత్‌లో సీఎం చంద్రబాబు పర్యటించారు. రెన్యూవబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ సమ్మిట్ అండ్ ఎక్స్‌పో 2024 నాలుగో విడత సదస్సు గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఈరోజు(సోమవారం) జరిగింది. గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో ఈ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఏపీ సీఎం చంద్రబాబు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రసింగ్ పటేల్, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులు పెట్టాలని సీఎం చంద్రబాబు కోరారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయని చెప్పారు. 2014లో ఏపీలో సౌర, పవన విద్యుత్ ప్రవేశపెట్టామని తెలిపారు. ప్రస్తుతం గ్రీన్ ఎనర్జీ రెవల్యూషన్ మొదలైందని అన్నారు. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవని చెప్పారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉందని చెప్పారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా ట్రాన్స్‌మిషన్ చేయాలని సూచించారు. మాన్యుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను ప్రమోట్ చేయాలని అన్నారు. క్లీన్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు పెట్టుబడిదారులను ఆకర్షించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా ఉపాధి కల్పన చేస్తున్నట్లు వివరించారు. ఏపీలో ఉత్తమ పారిశ్రామిక విధానాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఉత్తమ విధానాల ద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించినట్లు వెల్లడించారు. గతంలో ఐటీని ప్రవేశపెట్టినప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయని గుర్తుచేశారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారత్ నుంచి వచ్చిన వారు ఉన్నారని సీఎం చంద్రబాబు వివరించారు.

# మంత్రి లోకేష్‌కు డిప్యూటీ సీఎం పవన్ అభినందనలు



అమరావతి: విశ్వ విద్యాలయాలను ప్రక్షాళన చేయాలని మంత్రి నారా లోకేష్ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ) ట్విట్టర్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. విద్యా సంస్థాగత సాధికారత దిశగా గొప్ప చొరవ తీసుకున్నందుకు నారా లోకేష్‌కు పవన్ కళ్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## జగన్‌కు మంత్రి నారా లోకేష్ స్ట్రాంగ్ వార్నింగ్

గ్రామీణాభివృద్ధిశాఖ ప్రపంచ రికార్డ్.... మరోవైపు.. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖలో ఏపీ ప్రభుత్వం ప్రక్షాళన చేపట్టింది. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ పలు మార్పులు చేపట్టడంతో ఈ శాఖ క్రమక్రమంగా మంచి ఫలితాలు రాబడుతోంది. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ఆ శాఖకు అరుదైన గౌరవం దక్కింది. ఒకే రోజు పెద్ద సంఖ్యలో గ్రామ సభలు నిర్వహించినందుకు గానూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రపంచ రికార్డ్‌కు ఎక్కింది. ఏపీ వ్యాప్తంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏపీ ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే.

## పడవల తొలగింపులో కొత్త విధానానికి శ్రీకారం...

పెద్ద ఎత్తున గ్రామ సభలను నిర్వహించడాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్‌ను ఈ రోజు (సోమవారం) ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలిపారు. పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి శాఖకు ప్రపంచ రికార్డు వరించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

## పీసీసీ చీఫ్ గా హై కమాండ్ ఇచ్చిన బాధ్యతను నెరవేర్చా : సీఎం రేవంత్ రెడ్డి

పీసీసీ చీఫ్ గా హై కమాండ్ ఇచ్చిన బాధ్యతను నెరవేర్చానని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహేష్ కుమార్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు రేవంత్ రెడ్డి. గాంధీ భవన్ లో సోనియాగాంధీ ఆశీర్వాదంతో శాసన మండలి సభ్యులు అయినటువంటి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలంగాణ పీసీసీ బాధ్యతలు అప్పగించడం సంతోషకరమన్నారు. సోనియాగాంధీ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని జూన్ 02, 2014లో తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలోకి రాలేకపోయింది. 2014 నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు నానా కష్టాలు ఎదుర్కొని 2023 ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు కృషితో విజయం సాధించినట్టు తెలిపారు. ఎన్నో పోరాటల తరువాత స్వరాష్ట్రం వచ్చింది. జులై 07, 2021పీసీసీ చీఫ్ గా హై కమాండ్ ఇచ్చిన బాధ్యతను నెరవేర్చాను అని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. వరంగల్ సభా వేదికగా రైతు రుణమాఫీ హామీ ఇచ్చాం. తుక్కుగూడ వేదికగా ఆరు గ్యారెంటీలు ఇచ్చామని గుర్తు చేశారు.

## పొలాల్లోకి దూసుకొచ్చిన రైలు ఇంజన్!



సర్వసాధారణంగా రైలుని మనం పట్టాలపై తప్పితే మరెక్కడా చూసే అవకాశం ఉండదు. కానీ తాజాగా సోషల్ మీడియాలో ఒక ఫోటో వైరల్ అవుతోంది. అందులో రైలు ఇంజన్ పొలాల్లో పార్క్ చేసి ఉన్నట్లుగా కనిపిస్తోంది. అది చూసిన జనం ఆశ్చర్యంతో ఇది నిజమేనా లేక తమ కళ్లేమైనా భ్రమపడుతున్నాయా అని మళ్లీమళ్లీ అదే పిక్ వైపు పరీక్షించి చూస్తున్నారు. కానీ అది నిజమే. బీహార్‌లోని గయాకు సమీపంలోని పొలాల్లో శుక్రవారం సాయంత్రం ఈ దృశ్యం కనిపించింది.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

వెనకాల ఎలాంటి బోగీలు లేకుండా కేవలం ఇంజన్ మాత్రమే లూప్ లైన్ లో గయా వైపు వెళ్తోంది. కోల్హానా స్టేజ్ దాటి వజీర్‌గంజ్ స్టేషన్ వైపు వెళ్తున్న సమయంలోనే ఇంజన్ అదుపుతప్పినట్లు లోకోపైలట్ గ్రహించారు. అలాగే ముందుకెళ్తే రైలు పట్టాలపై ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఆ ప్రమాదాన్ని నివారించాలంటే ఈ రైలు ఇంజన్‌ని పక్కకు పోనివ్వక తప్పదనే నిర్ణయానికొచ్చారు. వెంటనే రైలును లూప్ లైన్ నుండి పక్కకు తప్పించారు. అలా రైలు ఇంజన్ ఆ పట్టాలు ముగిసే వరకు వెళ్లి ఆ తరువాత పొలాల్లోకి దూసుకెళ్లి ఆగిపోయింది.

## నేను సీనియర్‌ని, సీఎం పదవి అడుగుతా..



చండీగఢ్: హర్యానా అసెంబ్లీ ఎన్నికల 2024) వేళ బీజేపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అనిల్ విజ్ ముఖ్యమంత్రి పదవిపై ఆదివారంనాడు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కావాలని అడుగుతానని చెప్పారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన రికార్డు అనిల్ విజ్‌కు ఉంది. ప్రస్తుతం ఏడోసారి ఆయన ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. అయితే ఈసారి బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నయబ్ సింగ్ సైని హర్యానా ఎన్నికలకు వెళ్తుండటం, పార్టీ తిరిగి అధికారంలోకి వస్తే ఆయనే ముఖ్యమంత్రి అవుతారంటూ బీజేపీ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో అనిల్ విజ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**పార్టీని ఇంతవరకూ ఏదీ కోరలేదు..**

వరకూ నేను పార్టీ నుంచి ఏదీ కోరుకోలేదు. హర్యానా ప్రజలు నన్ను కలుసుకునేందుకు వచ్చారు. అంబాలాలో కూడా ప్రజలు నా సీనియారిటీని ప్రస్తావించి మీరెందుకు ముఖ్యమంత్రి కాకూడదని అడిగారు. ప్రజల కోరిక, సీనియారిటీ ప్రాతిపదికగా ఈసారి నేను సీఎం పదవి ఇవ్వాలని అడుగుతాను" అని 71 ఏళ్ల అనిల్ విజ్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. తనను ముఖ్యమంత్రిని చేస్తారా లేదా అనేది పార్టీ నిర్ణయానికే వదిలిపెడతానని, తనను సీఎం చేస్తే మాత్రం హర్యానా ముఖచిత్రంలో మార్పులు తీసుకువస్తానని చెప్పారు.

**మాకే అధికారమిస్తే మద్యంపై నిషేధం గంటలో ఎత్తేస్తా**

**అలాంటి రూలేమీ లేదు..**

ముఖ్యమంత్రి అభ్యర్థిగా సైనిని పార్టీ ప్రకటించింది కదా అని అడిగిన ప్రశ్నకు అనిల్ విజ్ సూటిగా సమాధానమిస్తూ, ముఖ్యమంత్రి పదవి కోసం క్లెయిమ్ చేసుకోరాదనే రూలేమీ లేదని, తాను అడిగేది అడుగుతానని, పార్టీ నిర్ణయానికే ఆ విషయాన్ని వదలిపెడతానని చెప్పారు. మరో వారం రోజుల్లో పోలింగ్ జరగనున్న సమయంలో ఇలాంటి క్లెయిమ్ చేసుకోవడంపై బదులిస్తూ, తనను కలుసుకునేందుకు వచ్చిన ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకునే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని అనిల్ విజ్ అన్నారు. గత మార్చిలో మనోహర్ లాల్ ఖట్టార్‌ను సీఎం పదవి నుంచి తప్పించి ఆయన స్థానంలో ముఖ్యమంత్రిగా సైనికి బీజేపీ అధిష్ఠానం పగ్గాలు అప్పగించింది.

## ఏపీలో మద్యం దుకాణాలు వారికే - ధరలు ఫిక్స్..!!



ఏపీలో కొత్త మద్యం పాలసీపై తుది కసరత్తు జరుగుతోంది. ఈ నెల 18న జరిగే మంత్రివర్గ భేటీలో నూతన లిక్కర్ విధానానికి ఆమోదం తెలపనుంది. మంత్రి వర్గ ఉపసంఘం తమ సిఫార్సులను కేబినెట్ కు సమర్పించనుంది. మద్యం దుకాణాలు. .బార్లను గతంలో లాగానే ప్రయివేటు వ్యక్తులకు అప్పగించాలని నిర్ణయించారు. ఈ మేరకు 19న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ధరల విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు.

**కొత్త పాలసీపై కసరత్తు**

ఏపీలో అధికారంలోకి వస్తే పాత మద్యం బ్రాండ్లను అందుబాటులోకి తీసుకురావటంతో పాటుగా తక్కువ ధరలకే మద్యం అందిస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో కొత్త మద్యం పాలసీ పైన కసరత్తు చేస్తోంది .ఇందు కోసం నియమించిన కమిటీ ఇతర రాష్ట్రాల్లో అమల్లో ఉన్న విధానాలను పరిశీలించింది. అక్టోబర్ 1 నుంచి రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీఅ అమల్లోకి రానుంది .దీనికి సంబంధించి ఈ నెల 18న జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. పాలసీలో భాగంగా మద్యం విక్రయాలు..ధరలకు నూతన మార్గదర్శకా లను ఖరారు చేయనున్నారు.

**19న నోటిఫికేషన్**

వైసీపీ హాయంలో ప్రభుత్వమే మద్యం దుకాణాలను నిర్వహించింది. కూటమి ప్రభుత్వం తిరిగి టెండర్ల ద్వారా బార్లు..మద్యం దుకాణాలను నిర్వహించేలా సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. ఈ మేరకు 18న కేబినెట్ లో నూతన పాలసీకి ఆమోదం తెలిపి..19న కొత్త దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. బార్లు, ధరలకు ఫీజుల పైన తుది కసరత్తు జరుగుతోంది. అదే విధంగా బార్లు, మద్యం దుకాణాలకు ఎంత దూరం ఉండాలి.. ఎలాంటి నిబంధనలు అమలు చేయాలనే దాని పైన ఈ నెల 17న మంత్రివర్గ ఉప సంఘ సమావేశంలో తుది మసాయిదా సిద్దం చేయనున్నారు. విమర్శలకు తావు లేకుండా నోటిఫికేషన్ ఉండాలని భావిస్తున్నారు.

**ధరల పైనా చర్చలు**

అదే సమయంలో బ్రాండెడ్ మద్యం అమ్మకాలను తిరిగి రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇప్పటికే బ్రాండెడ్ కంపెనీల ప్రతినిధులతో ప్రభుత్వంలోని మంత్రులు సమావేశమయ్యారు. తక్కువ ధరలకే అమ్మకాల పైన చర్చించారు. తిరిగి రాష్ట్రంలో తమ ఉత్పత్తులను విక్రయించుకొనేలా ప్రభుత్వం నుంచి సహకారం ఉంటుందని..వినియోగదారుడి పైన భారం పడకుండా ధరలను ఖరారు చేయాలని సూచించారు. దీంతో, కొంత మేర మద్యం ధరలు తగ్గించి అమ్మకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ మొత్తం అన్ని అంశాలపైన ఈ నెల 19న స్పష్టత రానుంది.

# టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ గౌడ్..

# సీనియర్ నేతలు ఏమన్నారంటే..

హైదరాబాద్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) నూతన అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కొత్త టీపీసీసీ చీఫ్‌కు మాజీ పీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ జెండాను అందజేశారు. దీంతో ఆయనకు బాధ్యతలు అప్పగించినట్లు అయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్లల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి తర్వాత ఈ బాధ్యతలు చేపట్టిన మూడో వ్యక్తిగా మహేశ్ కుమార్ గౌడ్ నిలిచారు. గాంధీ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున హాజరయ్యారు. ముందుగా గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకుని మహేశ్ గౌడ్ నివాళులు అర్పించారు. అక్కడ్నుంచి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షి, కార్యకర్తలతో కలిసి ఆయన భారీ ర్యాలీగా గాంధీ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ తన ఛాంబర్‌లో పూజలు నిర్వహించిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీ పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టడంపై ఏఐసీసీ సెక్రటరీ జనరల్ దీపాదాస్ మున్షి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా దీపాదాస్ మాట్లాడుతూ.."మహేశ్ గౌడ్ టీపీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉంది. పార్టీలో ఆయన కిందిస్థాయి నుంచి ఎదిగిన వ్యక్తి. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తింపు ఉంటుందని చెప్పడానికి ఇదే నిదర్శనం.



మహేశ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది" అని చెప్పారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మీడియాతో మాట్లాడారు. మహేశ్ గౌడ్‌కు అధిష్ఠానం గురుతర బాధ్యత అప్పగించిందని.. కొత్త, పాత వారిని కలుపుకుని ఆయన పనిచేయాలని ఆయన సూచించారు. తెలంగాణకు ఓబీసీ నాయకత్వం రావడం చాలా సంతోషంగా ఉందని హనుమంతరావు చెప్పుకొచ్చారు. టీపీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మహేశ్ కుమార్ గౌడ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులున్నా.. పార్టీని అధికారంలోకి తెచ్చారని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ప్రతి నియోజకవర్గానికీ 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వబోతున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. రూ.18వేల కోట్లు రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని భట్టి చెప్పారు. కాంగ్రెస్ కోసం పని చేసిన వారిని ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందని ఆయన చెప్పుకొచ్చారు. ఇప్పటికే అనాదిగా పనిచేస్తున్న వారికి పదవులు ఇచ్చి గౌరవించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్దామని భట్టి పిలుపునిచ్చారు. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఏఐసీసీ మరోసారి నిరూపించిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణలో ఇతర పార్టీల్లో ఒకే కుటుంబ నాయకత్వం ఉంటుందని, కానీ కాంగ్రెస్‌లో అలా ఉండదని ఉత్తమ్ చెప్పారు. త్యాగం చేసిన వారిని పార్టీ ఎప్పుడూ మరిచిపోదని చెప్పారు. దేశంలో ప్రధాని మోదీ గ్రాఫ్ పడిపోతోందని, రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు. దేశ స్వాతంత్ర్యానికి, నిజాం రాజ్యం విలీనానికి, తెలంగాణకు బీజేపీకి సంబంధమే లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## దేశంలోనే తొలిసారిగా ఎల్‌బీనగర్ మెట్రోస్టేషన్‌లో ఆరోగ్య కేంద్రాలు ప్రారంభం

హైదరాబాద్: దేశంలోనే మొట్టమొదటి సారిగా హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లలో ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావడం గర్వకారణమని గ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. మిట్టా ఎక్స్‌లెన్స్ ఆధ్వర్యంలో ఈరోజు (ఆదివారం) ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్‌లో పాలీ హెల్త్ క్లినిక్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హాజరయ్యారు. ఎల్‌బీనగర్ వరకు మెట్రో రైల్లో ప్రయాణించిన ఆమె.. ఆ స్టేషన్‌లో లాంఛనంగా ఆరోగ్య సేవలను ప్రారంభించారు.

**సీఎం రేవంత్ ఇంటి వద్ద బ్యాగ్ కలకలం**

ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ... మెట్రో ప్రయాణికులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా ఈ వైద్య సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. తొలిసారిగా హెల్త్ ఏటీఎం కూడా అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. రక్త పరీక్షలు, డయాగ్నస్టిక్ సౌకర్యం, మెడికల్ షాప్, వైద్య నిపుణులు, ఫిజియోథెరపీ, టెలీమెడిసిన్, డెంటల్ కేర్ ఇలా అన్నీ సౌకర్యాలు మెట్రో స్టేషన్‌లో ఉంటాయన్నారు. ఆధునిక కార్పొరేట్ స్థాయి వైద్యం మెట్రో స్టేషన్‌లలో అందుబాటులోకి రావడం దేశంలోనే రికార్డు అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి వివరించారు.



**అరెకపూడి గాంధీ నివాసానికి భారీగా చేరుకున్న పోలీసులు**

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... లక్షలాది మంది ప్రయాణించే మెట్రో ట్రైన్లలో ఎలాంటి అనారోగ్యానికి గురైనా వెంటనే ఎమర్జెన్సీ క్లినిక్స్ ఆయా మెట్రోస్టేషన్లలో అందుబాటులోకి తీసుకు రావడం గొప్ప విషయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపు ఆదర్శనీయమని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.

**మినిస్టర్ క్వార్టర్స్ ముట్టడికి బీఆర్ఎస్వీ యత్నం**

మిట్టా ఎక్స్ లెన్స్ చైర్మన్ డా. మిట్టా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఎల్‌బీనగర్‌లో తొలి క్లినిక్ ప్రారంభించామని, త్వరలో మియాపూర్, రాయదుర్గం మెట్రో స్టేషన్లలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకు రానున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా వంద మెట్రో కేంద్రాల్లో ఆరోగ్య సేవలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇచ్చిన 'ఎనీమియా ముక్త భారత్' పిలుపులో భాగంగా తాము ఉచితంగా హిమోగ్లోబిన్ పరీక్షలు చేయనున్నట్లు ప్రకటించారు.

# ఉద్యోగ ప్రకటనలు చేస్తామని హామీ

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని అయినప్పుడే ఫైనల్స్‌లో గెలిచినట్లు అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మహేశ్ కుమార్ గౌడ్‌కు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గాంధీభవన్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ అధిష్ఠానం ఎంతో నమ్మకంతో మహేశ్ కుమార్‌కు కీలక బాధ్యతలు అప్పగించిందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తాను 38 నెలలపాటు ప్రజల తరపున పోరాడినట్లు సీఎం రేవంత్ చెప్పారు. ప్రభుత్వం, పార్టీ జోడెద్దులుగా సాగాలనే ఉద్దేశంతో అధిష్ఠానం బలహీన వర్గాలకు చెందిన మహేశ్‌కుమార్ గౌడ్‌ను పీసీసీ అధ్యక్షునిగా ఎంపిక చేసిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నూతన పీసీసీ అధ్యక్షుని ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల్ని జనంలోకి తీసుకెళ్తామని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను అమలు చేస్తోందన్నారు సీఎం రేవంత్. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టులోపే రూ.2 లక్షల రుణమాఫీ చేసి చూపించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ రుణం రూ.2 లక్షలకు పైగా ఉన్న రైతులు భయపడొద్దని, అందరికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు. రుణమాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమన్న హరీశ్‌రావు సమాధానం చెప్పాలని సీఎం రేవంత్ మరోసారి




సవాల్ విసిరారు. కేసీఆర్ కుటుంబంలో ఉద్యోగాలు పోతేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని చెప్పామన్నారు సీఎం రేవంత్. తమ ప్రభుత్వం ఇప్పటికే 30వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్న రేవంత్‌రెడ్డి.. ఈ ఏడాది చివరి నాటికి మరో 35 వేల ఇచ్చారు. ఒక్క ఏడాదిలోనే 65వేల నింపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే ఉపేక్షించేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. అరెకపూడిగాంధీ, కౌశిక్‌రెడ్డి వ్యవహారంపై పరోక్షంగా స్పందించిన రేవంత్.. మా ఇంటికి వస్తామని బెదిరిస్తే, మావారే వెళ్లి వారి పనిపట్టారన్నారు. మహేశ్‌కుమార్‌గౌడ్ సౌమ్యుడు అని ఎవరైనా తోకజాడిస్తే.. ఆయన వెనుక తానున్నానన్న విషయం మరచిపోవద్దని స్పష్టం చేశారు సీఎం రేవంత్. కాగా, ఇప్పటివరకు జరిగిన ఎన్నికలు, విజయాలు సెమీఫైనల్స్ మాత్రమేనని రేవంత్ స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ప్రధానిగా చేసినప్పుడే మనం ఫైనల్స్‌లో విజయం సాధించినట్లు అని.. అప్పటివరకు విశ్రమించవద్దని పిలుపునిచ్చారు. 1994 నుంచి రాష్ట్రంలో ప్రతిపార్టీ రెండుసార్లు చొప్పున గెలిచిందని, కాంగ్రెస్ కూడా కచ్చితంగా వరసగా రెండుసార్లు అధికారంలోకి వస్తుందని సీఎం రేవంత్ ధీమా వ్యక్తం చేశారు.

## 2 ఎకరాలు.. 2 లక్షల కోట్లు.. చంద్రబాబుపై యాంకర్ శ్యామల ఫైర్

వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సినీ పరిశ్రమకు గట్టి వాయిస్‌గా నిలబడిన వారిలో యాంకర్ శ్యామల ఒకరు. వైఎస్ కుటుంబంతో సత్సంబంధాలు ఉండటంతో జగన్‌కు గట్టి మద్దతుదారుగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేశారు. ప్రస్తుతం ఏపీలో టీడీపీ - జనసేన- బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో శ్యామల సైలెంట్ అయ్యారు. అయితే ఆమె సేవలను గుర్తించిన జగన్ తాజాగా శ్యామలకు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాల్లోకి వెళితే.. తన షోలు, సినిమా ఈవెంట్లు, సినిమాల్లో చిన్నాచితకా ఈవెంట్లతో మంచి పాపులారిటీ సంపాదించారు శ్యామల. క్లీవేజ్ షోకు దూరంగా సాంప్రదాయబద్ధంగా కనిపించేవారు. పెళ్లయి, ఓ బిడ్డకు తల్లయినా శ్యామల అందం కొంచెం కూడా తగ్గలేదు. తన భర్త నరసింహారెడ్డి వైసీపీకి మద్ధతుదారు కావడంతో ఆమె కూడా ఆయన అడుగుజాడల్లోనే నడిచారు. వైఎస్ కుటుంబంతో శ్యామల ఫ్యామిలీకి సన్నిహిత సంబంధాలున్నాయి. జగన్, షర్మిల పాదయాత్రలలో నరసింహారెడ్డి, శ్యామల కనిపించిన సంగతి తెలిసిందే. జగన్మోహన్ రెడ్డికి వీరాభిమాని అయిన శ్యామల.. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు 2024లో వైసీపీ తరపున ప్రచారం చేశారు . ఈ సందర్భంగా ఓ ఛానెల్‌లో మాట్లాడుతూ .. ముసలి తోడేలు, గుంట నక్క కథ చెప్పింది. ఇది పరోక్షంగా చంద్రబాబు , పవన్ కళ్యాణ్‌లను ఉద్దేశించినదేనంటూ రెండు పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. తీరా ఎన్నికలు ముగిసి కూటమి అధికారంలోకి రావడంతో తనకు బెదిరింపులు వస్తున్నాయని, చాలా భయమేస్తోందని తనను బతకనీయండి అన్నా అంటూ శ్యామల ఓ వీడియో రిలీజ్ చేశారు. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ ప్రక్షాళనపై దృష్టిపెట్టిన వైఎస్ జగన్ .. పార్టీ కమిటీలు, అనుబంధ సంఘాల కార్యవర్గాలను మారుస్తున్నారు. తాజాగా పార్టీ వాయిస్‌ని బలంగా వినిపించే వారికి కీలక బాధ్యతలు కట్టబెడుతున్నారు జగన్. దీనిలో భాగంగా కొత్తగా నలుగురిని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధులుగా నియమించారు. వారే భూమన కరుణాకర్ రెడ్డి, జూపూడి ప్రభాకర్ రావు, ఆర్కే రోజా, యాంకర్ శ్యామల. దీనిపై స్పందించిన శ్యాంకర్. తనను పార్టీ





అధికార ప్రతినిధిగా నియమించినందుకు వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా పదవి దక్కిందో లేదో వెంటనే యాక్షన్‌లోకి దిగిపోయారు శ్యామల. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రజలకు సాయం చేసే విషయంలో జగన్‌మోహన్ రెడ్డిపై పిల్లికి కూడా బిచ్చం వేయని చంద్రబాబు, నారా లోకేష్‌ల సన్నాయి నొక్కులు చూస్తుంటే నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదన్నారు. 2 ఎకరాల నుంచి రూ.2 లక్షల కోట్లకు పైగా సంపాదించుకున్న చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎంతమందికి సాయపడ్డారని శ్యామల ప్రశ్నించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన ప్రతీకార దాడుల్లో నష్టపోయిన 200 మందికి పైగా బాధిత కుటుంబాలకు వైఎస్ జగన్ సాయాన్ని అందించారని ఆమె తెలిపారు. విశాఖలోని ఓ ఫార్మా కంపెనీలో జరిగిన పేలుడులో 17 మంది చనిపోతే.. ఒక్కొక్క కుటుంబానికి రూ.5 లక్షలు, గాయపడ్డ 41 మందికి లక్ష చొప్పున జగన్ సాయం అందించారని శ్యామల వెల్లడించారు. విజయవాడలోని వరద బాధితులకు ఇప్పటికీ సాయం అందుతోందని, పులివెందులోని వెంకటప్ప స్కూల్‌లో ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మరి శ్యామల వ్యాఖ్యలకు టీడీపీ నుంచి ఎలాంటి కౌంటర్ వస్తుందో వేచి చూడాలి.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com